# వరంగల్ వార్త

బుధవారం 4, జనవరి 2023

16 పేజీలు


## ప్రశాంతంగా ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

- డిసెంబర్ 8వ తేది నుండి కె.యూ మైదానంలో 22 రోజులు జరిగిన ఇవెంట్స్
- చివరగా(57.3శాతం) అభ్యర్థులు తుది పరీక్షకు అర్హత సాధించారు.
- సీపీ ఎ.వి.రంగనాథ్

2లో..





# పోటీ పరీక్షలకు సమాయత్తం

◆పోటీ పరీక్షలకు సమాయాత్తం ◆నోటిఫికేషన్‌ల జారీతో.. ◆ప్రిపరేషన్‌లో నిమగ్నమైన నిరుద్యోగులు ◆కోచింగ్ బాట పట్టిన వైనం

వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి:

నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయకపోవడం పట్ల నిరుత్సాహం చెందిన యువత ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ ప్రభుత్వం జారీ చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కటిగా నోటిఫికేషన్స్ ఇస్తుండడంతో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కొంత కాలంగా ప్రైవేట్, పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్న వారంతా ధరఖాస్తులు చేయడం, ప్రిపేరవడంలో నిమగ్నమయ్యారు. అవకాశాలు ఉన్న వారు కోచింగ్‌లకు వెళ్తుండగా మరి కొందరు పోటీ పరీక్షల మెటీరియల్‌ను సమకూర్చుకుని ఇళ్ల వద్దనే ప్రిపేర్ అవుతున్నారు.

తరువాయి 2లో..



## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**




**మహబూబాబాద్, జనవరి 03, ప్రభాతవార్త:**
యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుల క్రీడల శాఖాధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2023 కార్యక్రమాన్ని అనిల్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక ముఖ్య అతిధిగా విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత విద్యనభ్యసిస్తూ క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అదేవిధంగా స్వామి వివేకానంద చిన్నతనంలోనే యువ తను ఉత్తేజపరచిన గొప్ప వ్యక్తులుగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వలననేడు మహానుభావుడు వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోగలుగుతున్నామన్నారు. అనంతరం యువతీయువకులు ప్రదర్శించిన జానపద నృత్యాలు సభికులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగోరిగూడెం వాసుల చావులకు.. కారకులెవరు?

- శవాలపై రాజకీయ రంగు పూస్తున్నారా?
- నిందితులను కాపాడేదెవరో?
- నేతలకు వత్తాసు పలికే
- ఆ శాఖల అధికారులు ఎందరు?
- సంఘటనకు బాధ్యులైన డ్రైవర్ ఆచూకి ఎక్కడ?

2లో..



**కురవి, జనవరి 03, ప్రభాతవార్త:**
తెల్లారితే జనవరి 1వ తారీఖు. డిసెంబర్ 31న సమయం 7:25 ని॥లకు కనురెప్ప కొట్టి తెరిచే లోపే బండరాయి కింద 1 శవంతో పాటు క్షతగాత్రలను ఆసుపత్రికి తరిలించి చికిత్స అందిస్తున్నారు. మరొకరిని మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజిఎంకు తరలించే క్రమంలో మృతి చెందారు. సుమారు 3 రోజులు కావస్తున్నా ఈ ముగ్గురు చావుకు కారకులైన గ్రానైట్ రాయి తరిలిస్తున్న లారీడ్రైవర్ ఆచూకి కనుగొనకపోవడం వైఫల్యం పోలీసు అధికారులదే అని స్పష్టంగా తెలుస్తుంది. ఇదిలా ఉండగా అర్ధరాత్రి గ్రానైట్ ఓవర్ లోడుతో లారీ కేసముద్రం ప్రాంతం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్ర నుండి ఖమ్మం ప్రాంతానికి తరలించే క్రమంలో..

# పోటీ పరీక్షలకు సమాయాత్తంన

మొదటి పేజీ తరువాయి..

కోచింగ్ సెంటర్లలో చేరేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుద్యోగులు ఇళ్లకే పరిమితమై పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది కోచింగ్ సెంటర్ల బాట పట్టారు. కొందరు హైదరాబాద్ వెళ్లగా మరి కొ ందరు ఆయా గ్రామాల నుండి జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కోచింగ్ సెంటర్లలో చేరి పోటీ పరీక్షలకు సమాయాత్తమవుతున్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే వారి సంఖ్య వేల సంఖ్యలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, యూనివర్సిటీలలో కష్టపడి చదువుతూ డిగ్రీలు పొందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేట్ రంగంలో పనిచేయాలంటే ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఏదో ఒక పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉద్యోగ అవకాశాలు దొరకక ఉపాధి అవకాశాలతోనే సరిపెట్టుకుంటున్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న వారు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఉద్యోగాలను వదులుకుని కొందరు, సెలవులు పెట్టుకుని మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సైతం పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు సమాయాత్తం అయ్యారు. సెలవులు కూడా పెట్టుకుంటున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ అవుతుందో లేదో అనే సందేహంతో ముందు జాగ్రత్త చర్యగా పోటీ పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. ఎలాగైనా ప్రతిభను చాటుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అప్పు తెచ్చి అయినా సరే కోచింగ్‌కు వెళ్లి పోటీ పరీక్షల్లో మెరిట్ సాధించాలనే దృఢ నిశ్చయంతో కొందరు నిరుద్యోగులు ముందుకు సాగుతున్నారు. కొంత కాలంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేయకుండా కాలయాపన చేసింది. నిరుద్యోగులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎన్నో ఆందోళనలు చేపట్టారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా ముందు చూపుతో నిరుద్యోగ సమస్య తీర్చాలనే ఉద్దేశ్యంతో కొన్ని నోటిఫికేషన్లు కూడా జారీ చేసింది. నిరుద్యోగులు దరఖాస్తులు చేసు_న్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గాను రా ష్ట్ర వ్యాప్తంగా 42,293 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. 2022 మార్చిలో ముఖ్యమంత్రి కెసిఆర్ 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొలువుల భర్తీకి నోటిఫికేషన్లు ఒక్కొక్కటిగా జారీ చేస్తున్నారు. పోలీస్ నియామకాలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిలో పోటీ పరీక్షలు నిర్వహించి నియామకాలను చేపట్టనున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు సైతం వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 12 వేల వరకు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. వారం, పది రోజుల్లో నోటిఫికేషన్లు కూడా జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా టిఎస్‌పిఎస్‌సి లెక్చరర్లు, ఎఎంవిఐ, లైబ్రేరియన్, అకౌంటెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ, ఇంటర్ విద్య కళాశాల విద్య ృవిభాగం పరిధుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపేందుకు నోటిఫికేషన్లు జారీ చేసింది. శాఖల వారీగా ఖాళీ పోస్టుల వివరాలను ఆయా శాఖల వెబ్‌సైట్‌లో ఉంచారు. దీంతో నిరుద్యోగులంతా ఒక్కసారిగా ప్రిపరేషన్‌కు సిద్ధమవుతున్నారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశ్యంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో భాగంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త

జనవరి 3:

స్టయివండరీ పోలీస్ కానిస్టేబుళ్ళు సబ్.ఇన్స్ పెక్టర్ నియమాకాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు మంగళవారం ముగిసాయి. గత నెల డిసెంబర్ 8వ తేది నుండి హన్మకొండ లోని కె.యూ మైదానంలో 22 రోజుల పాటు జరిగిన ఈ దేహదారుఢ్య పరీక్షల్లో 24,612 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 21585 మంది అభ్యర్థులు ఈ దేహదారుఢ్య పరీక్షలకు హాజరకాగా (88శాతం) చివరగా 12387 (57.3శాతం) మంది అభ్యర్థులు తుది వ్రాత పరీక్షకు అర్హత సాధించారు. ఇందులో 4,784 మహిళా అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీచేయగా, 4,458 మంది అభ్యర్థునులు ఈ పరీక్షలకు హాజరు కాగా ఇందులో 3,283 పైగా మహిళ అభ్యర్థునులు తుది పరీక్షకు అర్హత సాధించారు. ఈ పరీక్షలో సమయంలో పోలీస్ కమీషనర్ పరీక్షలు జరిగిన తీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ పరీక్షల అభ్యర్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలేత్తిన తక్షణమే ప్రథమ చికిత్స అందించేందుకు మైదానంలో డాక్టర్ల సహాయ బృందాన్ని అందుబాటులో వుంచారు. ఈ పరీక్షల్లో విధులు నిర్వహించిన అన్ని విభాగాలకు అధికారులకు ప్రశంస పత్రాలను అంతజేశారు. ఈ పరీక్షలు విజయవంతం కావడంలో కీలకంగా నిలిచిన అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సురేష్, ఏ.ఓ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంగోరిగూడెం వాసుల చావుకు కారకులెవరూ.?

మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్ జిల్లా, చిన్నగూడూరు మండలంలోని మంగోరి గూడెం గ్రామానికి చెందిన 7గురు కూలీలు ఆటోలో మహబూబాబాద్‌కి వస్తున్న క్రమంలో కురవి మండల శివారు పోలీస్ స్టేషన్, సోమ్లా తండ శివారు ప్రాంతంలోని జాతీయ రహదారిపై వస్తుండగా అదే క్రమంలో లారీ గ్రానైట్ ఓవర్‌లోడుతో వస్తూ అదుపు తప్పి భారీ బండరాయి లారోపై నుండి ఆటోపై పడడంతో అందులో ఉన్న ఏడుగురు కూలీలలో ఒకరు అక్కడే మృతి చెందగా మిగతా ఆరుగురిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో అందులో మరొకరు మృతి చెందారు.

ఇంత పెద్ద సంఘటన జరిగి మూడు రోజులు కావస్తున్నా ఆ కుటుంబాలకు న్యాయం చేసే నాధుడే లేకుండా పోయారని గ్రామస్తులతో పాటు మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అయితే ఇక్కడ గ్రానైట్‌కు సంబంధించిన బడారాజకీయ నేత ఓ ప్రజా ప్రతినిధి కనుసైగల్లోనే ఎలాంటి కేసులు కాకుండా చూసేందుకే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. పోలీసులు మాత్రం కేసును నమోదు చేసి విచారణ చేస్తున్నామని చెప్పటం వెనుక మర్మమేమిటో అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ప్రజా సంఘాల నాయకులు ఈ సంఘటనపై అధికారులను నిలదీస్తూ ఒత్తిడి తీసుకువచ్చే క్రమంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు జోక్యం చేసుకొని నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో పోలీసు, మైనింగ్, రోడ్డు భవనాల శాఖ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంత పెద్ద సంఘటన జరిగితే కనీసం బాధ్యులైన నిందితులతో పాటు వీరి వెనుక ఉండి రాజకీయ చక్రం తిప్పుతున్న వారిపై కూడా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గకుండా మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

నర్సంపేట, జనవరి 03, ప్రభాతవార్త

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం ఐద్వా పట్టణ కార్యదర్శి ఎండీ ఫరీదా అన్నారు. నిరంతరం మహిళాల అభ్యున్నతికి మహిళలకు విద్య అందించాలనే తాపత్రయంతో పని చేసిన చదువుల తల్లి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం ఐద్వా పట్టణ కార్యదర్శి ఎండీ ఫరీదా అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కోశాధికారి బిట్ర స్వప్న, నాయకులు గణిపాక ఇంద్ర, బీ లక్ష్మి, విజయలక్ష్మి, బీ యాక లక్ష్మి, నర్సింహరాములు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆమెకు ఘన నివాళి అర్పించడంతో పాటు ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఆమె చరిత్రను గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ వాణి పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అదేవిధంగా మహిళలను అక్షరాస్యులను చేయాలనే దృక్పథంతో మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన చదువుల తల్లి సావిత్రి బాయిపూలే అని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు విద్యావంతులు కావడమే లక్ష్యంగా ఆమె అనేక ఉద్యమాలు చేశారని ఆ మహనుభావురాలి ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్, పిండి యుగేందర్, సుధాకర్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

సివిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రవటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు పద్మశ్రీ అన్నారు. ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమన్నారు. చిత్రవటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్, సుభాష్, కర్ణాకర్, సంతోష్, కృష్ణమూర్తి, సతీష్, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, ఎబిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్, ఉపాధ్యాయులు మాధురి, సరస్వతి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసదర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నాటికలు, నృత్య, పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్య, సబిత, రాజ్యలక్ష్మి, షహీనా, మంజుల, సరస్వతి, కమలమ్మ, సుమలత, స్వరూప, దేవిక, అనిత, సుజాత, మౌనిక, నాగరాణి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ ఆచూకీ తెలుపగలరు..

మహముత్తారం, జనవరి 3, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల విజయ్ గత రెండు రోజులుగా కనబడుట లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఇంట్లో నుండి బయటకు వెళ్లి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. వివిధ గ్రామాల్లో వెతికిన విజయ్ ఆచూకీ మాత్రం దొరకలేదన్నారు. ఎవరికైనా విజయ్ కనిపిస్తే 9000641387అను ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించాలని విజయ్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



# మహనీయులను కొన్నివర్గాలకే ఆపాదించవచ్చు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 3 (ప్రభాతవార్త) :
మహనీయులను కొన్నివర్గాలకే ఆపాదించవచ్చు అని ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్ అధ్యక్షతన సెనెట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన 192వ సావిత్రిబాయి పూలే జయంతి సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు. విద్యతోనే సమస్యల పరిష్కారం సాధ్యం అని, గొప్ప స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే అని, వారి గొప్పతనాన్ని రాబోవు తరానికి తెలియచేయాలని కొనియాడారు. అలాగే టీం వర్క్‌తో పనులు పూర్తి చేసుకుందామని, ప్రతీ ఒక్కరు బాధ్యతతో మెలగాలని, రాష్ట్రం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల నుంచి మంత్రి ప్రతిభ గల విద్యార్థులు బయటకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు కె.మురళి మనోహర్, ఎన్‌పిటీ ఆచార్యులు డాక్టర్ వలపుదాసు రమ మాట్లాడారు. అనంతరం విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యాలయాన్ని



యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య టి.రమేష్, ఇతర బాధ్యులతో కలిసి ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎం.నాగేంద్రబాబు, ఆచార్య టి.మనోహర్, పి.మల్లారెడ్డి, గుండాల మదన్‌కుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నేటినుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 3 (ప్రభాతవార్త) :
కేయూ డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 5వ తేదీనుంచి ఉదయం 9గటల నుంచి 12గంటల మధ్య, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 4వ తేదీనుంచి 9గంటల నుంచి 12గంటల మధ్య జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక సంయుక్త ప్రకటనలోతెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని వారు తెలిపారు.

## ఆర్ట్స్ కాలేజీలో సావిత్రిబాయి పూలే జయంతి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 3 (ప్రభాతవార్త) :
అణగారిన వర్గాల జీవితాల్లో అక్షరదారిని చూపిన తల్లి సావిత్రిబాయి పూలే అని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. మంగళవారం కళాశాలలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల బాలికల విద్యకోసం, సామాజిక దురాచారాలను రూపుమాపడంకోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడారు. నేటి యువతరం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

-స్త్రీవిద్య స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే..:
యూనివర్శిటీ మహిళ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ సౌజన్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.కవిత మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతమైన టీఎల్ఎం మేళ

శాయంపేట, జనవరి 3 (ప్రభాతవార్త) :
పెద్దకొడెపాక కాంప్లెక్స్ హెచ్ఎం అనురాధ, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు తమ విధుల్లో నిరంతర విద్యార్థులుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి టీఎల్ఎంలు ఉపయోగించాలని పెద్దకొడెపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అనురాధ, ఎఫ్ఎల్ఎన్‌నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు ఉపాధ్యాయులనుద్దేశించి అన్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల టీఎల్ఎం మేళాలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రోజువారి తరగతి గదుల్లో పాఠాల బోధనకు టీఎల్ఎంలుఎంతో ఉపయోగకరంగా ఉంటాయని దీనికోసం శ్రమించిన తీరురాబోయే రోజులలో వినూత్నంగా పాఠాలు బోధించడానికి చాలా ఉపకరిస్తుందని తెలిపారు. ఈ మేళాలో మొత్తం 11పాఠశాలల నుంచి తెలుగులో22, ఆంగ్లంలో 30, గణితంలో 17 మొత్తం 104ఎగ్జిబిట్స్‌రాగా ఉత్తమమైన పది ఎగ్జిబిట్లను జిల్లాస్థాయికి ఎంపికచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్‌పీలుగా శ్రీధర్, రఘు వ్యవహరించగా వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్‌పీ వంశీ,



నిర్మల పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా భాస్కర్‌రావు, కిరణ్మయి వ్యవహరించారు.

## పీఆర్‌టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



శాయంపేట, జనవరి 3 (ప్రభాతవార్త) :
జడ్పీహెచ్ఎస్ పత్తిపాక, జడ్పీహెచ్ఎస్ పెద్దకొడెపాక పాఠశాలలో పీఆర్‌టీయు టీఎస్ శాయంపేట మండలశాఖ 2023నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండలశాఖ అధ్యక్షులు తోట రాజా యుగేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్‌రావు ముఖ్య అతిథులుగా జడ్పీహెచ్ఎస్ పెద్దకొడెపాక ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బందారి మధు, జి.సారంగపాణి, ఆర్.సుధాకర్, బి.బాలగంగాధర రాజు, ఎం.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 11న ఛలో బెంగుళూరు

కామేపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):
ఈ నెల 11న బెంగుళూరులో జరుగు ఎంఎస్పీ ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ మహాసదస్సుకు వేలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ ఆయా సంఘాల శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు.

## రేషన్‌డీలర్ల సంక్షేమసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సామల మల్లయ్య

శాయంపేట, జనవరి 3 (ప్రభాతవార్త) :



రాష్ట్ర రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు అయినటువంటి బత్తుల రమేష్‌బాబు శాయంపేట మండలరేషన్ సంక్షేమసంఘం డీలర్లను గుర్తించి శాయంపేట మండలానికి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా సామల మల్లయ్యను, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీగా కుసుమ మల్లయ్య, జిల్లాజాయింట్ సెక్రటరీగా దానబోయిన అశోక్, జిల్లా కమిటీ సభ్యురాలుగా చల్ల ఉమాదేవి నియమించి ధ్రువీకరణ పత్రం అందచేశారు. తన నియామానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు భత్తుల రమేష్‌బాబుకి, శాయంపేట మండల రేషన్ డీలర్స్ అమ్మ అశోక్, కొమురయ్య, రవి శంకర్, బాబురావు, ప్రకాష్‌గుప్తా లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన బాలికల వసతి గృహం నుంచి విద్యార్థినులు అదృశ్యం

### వార్డెన్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం

### రోజు గడిచిన ఆచూకి తేలలేదు

### పోలీసులు అదుపులో అనుమానితులు

సత్తుపల్లి, జనవరి 03 (ప్రభాతవార్త):
సత్తుపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో 9,10వ తరగతి విద్యనభ్యశిస్తున్న ఇద్దరు విద్యార్థినులు సోమవారం మధ్యాహ్నం అదృశ్యమయ్యారు. విద్యార్థినులు వసతి గృహం నుంచి అదృశ్యమై 24 గంటలు గడినప్పటికీ వారి ఆచూకి ఇంత వరకు తెలకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ వసతి గృహం వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి తొమ్మిది తరగతి, సత్తుపల్లి సిద్దారం గ్రామానికి చెందిన విద్యార్థి పదవతరగతిచదువుతున్నారు. వీరిద్దరు సోమవారం మధ్యాహ్నం హాస్టల్ నుంచి అదృశ్యమై మంగళవారం గడిచిప్పటికీ కూడా విద్యార్థుల ఎక్కడున్నారనేది తేలక పోవడంతో వారి తల్లిదండ్రులు వసతి గృహం వద్దకు వచ్చి వార్డెన్ మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లలు సోమవారం మధ్యాహ్నం హాస్టల్ నుంచి అదృశ్యమైన మాకు మంగళవారం వరకు చెప్పకుండా ఎందుకు దాచారని వార్డెన్‌పై ధ్వజమెత్తారు. తమ పిల్లలు ఎక్కడున్నారో గాలించి పట్టుకొని మాకు అప్పగించాలని తల్లిదండ్రులు హెచ్చరించారు.

### వార్డెన్ వివరణ :

వసతి గృహం నుంచి అదృశ్యమైన 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థుల అదృశ్యం పై వార్డెన్ మాధవిని విలేకరులు వివరణ కోరగా ... పదవతరగతి చదువుతున్న విద్యార్థిని జనవరి 1న పుట్టిన రోజు అని తండ్రి తీసుకెళ్లడానికి రావడందో 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థినిని కూడా పంపించడం జరిగిందని, వారు మరసటి రోజు ఉదయం హాస్టల్‌కు ఉదయం తండ్రి తీసుకొచ్చి అప్పగించారని అన్నారు. సోమవారం రోజు హాస్టల్‌లో విద్యుత్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని, ఆ పనులలో నిమ్మగ్నమై ఉండగా, ఈ లోగా వచ్చిన విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళ్లారని, రాత్రి భోజన సమయంలో హాజరు వేసే కాకపోడంతో విద్యార్థులు లేని సంగతి తోటి విద్యార్థుల ద్వారా మధ్యాహ్నమే వారు బయటకు గుర్తించడం జరిగిందని వార్డెన్ తెలిపారు. విద్యార్థుల అదృశ్యంపై సత్తుపల్లి పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. సీసీ పుటేజుల ఆధారంగా విద్యార్థులు బస్టాండ్‌లో బ్యాగ్‌లు పట్టుకొని ఉన్నట్లు సీసీ పుటేజుల ద్వారా గుర్తించారు. అయితే మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన ఓ యువకుడిని పోలీసుల అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.


IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, CUM XXIV ADDL, M.M COURT, R.R.DIST, AT HAYATHNAGAR
I.A.No. OF 2022
IN
I.A.No. 872 OF 2018
IN
O.S.No. 392 OF 2018

Between :
Smt. Dhravidam Prasanna Kumari ...Petitioner/Plaintiff
AND
Sanjay Kumar Bavipati & Another ...Respondents/Defendants

To
Narra Ramakanth Reddy, S/o Late Narra Shanishwar Reddy, Aged about 44 years, Occ: Business, R/o H.No. 8-83, Bachanappet Village and Mandal, Warangal District, Cell No.9160333331.
Whereas the plaintiff has instituted the above suit against you and another for declaration of title and recovery of possession in an extent of 350 Sq.yards, You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all meterial questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 19th day of January, 2023 at 10.30 am in the forenoon to answer the claim and further you are hereby directed to file on the day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.
Take Notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.
(BY ORDER OF THE COURT)

N. Sreekanth Yadav
B. Kavita Yadav
Advocates
H.No.17-1-383/A/9, Vinaynagar Colony, Saidabad, Hyderabad-500059
Ph: 9848269574, 9848992474

పరకాల వార్త

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

రాయపర్తి, జనవరి 3, ప్రభాతవార్త

మత బేధాలకు అధికంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి చదువుల తల్లి, గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రావ్, మహాత్మజ్యోతిరావుపేలే, సావిత్రిబాయిపూలే నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల వద్ద సావిత్రిబాయిపూలే 192వ జయంతి ఉత్సవాలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పాల్గొని నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి సమాజపు బ్రాహ్మణ వాద సంప్రదయాలను ఆధిత్య వర్గాలను దిక్కరించి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు. సమస్యలపై మడమ తిప్పని పోరాటమే ఆమె ధీరత్వం, ఆకలి గొప్ప వారికి కడుపు నిండడమే ఆమె ఆరాటం. సమాజంలో అసమానతలను తొలగించడమే ఆమె లక్ష్యం. అక్షర సమాజం



ద్వారా సమాజ అభివృద్ధి ఆమె జీవిత ధ్యేయం, సంఘసంస్కర్త రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి, శ్రీమతి సావిత్రి బాయిపూలే విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలియంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాల ప్రారంభించి పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి కుల వ్యవస్థ పునాదులు పేకలించి శూద్రుల అస్పృషుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మహనీయుల విగ్రహాల దాతల ఐత యాకయ్య, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఐత మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, ఎంపిటిసి వెంకన్న, ఐత కుమార్, సుధాకర్, యాకయ్య, నల్ల యాకయ్య, మచ్చ సత్యం, చందురాముయాదవ్, గుడ్ల గురునాథం, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

రాయపర్తి, జనవరి 3, ప్రభాతవార్త



రాయపర్తి మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా వెంకటేశ్వరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోతు అశోక్‌నాయక్, గౌరవ అధ్యక్షునిగా రేమిల్ల శంకర్‌రావు, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, కార్తిక్‌రెడ్డి, కోశాధికారిగా భూక్యవ ఎంకటేష్‌లను ఎన్నుకున్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

రాయపర్తి, జనవరి 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాట్రపల్లి, సన్నూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి మునావత్ వెంకన్న, కాట్రపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఎండి అన్వార్, మండల పార్టీ ముఖ్య నాయకులు, మచ్చ సత్యం, చందురామ్, ఐత కుమార్, గుడ్ల గురునాథం, కత్తి సోమన్న, ఎండి ఖలీల్, ఉబ్బని సింహాద్రి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

మహాముత్తారం, జనవరి 3, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మండల తహశీల్దార్ పాలకుర్తి మాధవి, మండలంలోని ఆయా పాఠశాల ఉపాధ్యాయునీలను జెడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-నడువలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో తహశీల్దార్ పాలకుర్తి మాధవి, మోడల్ పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ, మహాముత్తారం జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు సోమేశ్వరి, కోనంపేట ఉపాధ్యాయురాలు రత్న కుమారి, కస్తూరిభా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రమ, ఉషశ్రీ, జ్యోతిరాణి, రజిత ఉన్నారు. మహాముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్, స్థంభంపల్లి సర్పంచ్ జాడీ రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## కీటక జనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

రాయపర్తి, జనవరి 3, ప్రభాతవార్త

కీటక జనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చల్ల మధుసుధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కీటక జనిత నియంత్రణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బోదకాలు బాధితులు ఇంటి వద్దనే తీసుకోదగిన ఉపశమన కిట్లును ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, పైలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు. మన చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం వల్ల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, మండల వైద్యాధికారి భూక్య వెంకటేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, మండల కోఆప్షన్ సభ్యులు అప్రోపాషా, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



## స్వరాజ్య వేదికపై పల్లా బెదిరింపు వ్యాఖ్యలు సరికాదు

-ప్రజా సంఘాల నాయకులు కిరణ్, బాపు యాదవ్

మల్హర్‌రావు, జనవరి 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కవులు, రైతుల సమస్యలపై పోరాడుతున్న రైతు స్వరాజ్య వేదికపై రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్ల రాజేశ్వర్ రెడ్డి బెదిరింపు వ్యాఖ్యలు సరికాదని కాటారం సబ్ డివిజన్ ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, యువైఎఫ్ఐ నాయకులు అక్కల బాపు యాదవ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రాలో గ్రామీణ ప్రజలు, ఆదివాసీలు, నిరుపేదలు ఎదుర్కోంటున్న అనేక సమస్యలపై పోరాటం మొదలు పెట్టి 12సంవత్సరాలుగా పని చేస్తున్న ఏకైక వేదిక రైతు స్వరాజ్య వేదికే అని గుర్తు చేశారు. అలాంటి స్వాతంత్ర్య వేదికపై పల్ల రాజేశ్వర్ రెడ్డి బెదిరింపులకు దిగడం అప్రజాస్వామికమని మండిపడుతున్నారు. రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించకుండా 80శాతం ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమని అన్నారు. జీఓ 194అమలు చేయడం బాధిత కుటుంబాలకు పరిహారం గురించి, చట్ట ప్రకారం వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశమని అందుకే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. స్వరాజ్య వేదికపై పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వారితో పాటు ప్రజా సంఘాల నాయకులు గద్దం లచ్చన్న, ఎడ్ల రాములు, గద్దం సమ్మరాజు, వేల్పుల నారాయణ ఉన్నారు.

## అక్రమ మట్టి తరలింపును అడ్డుకోండి మహాప్రభో..!

-చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతుల వేడుకోలు

-నిద్రావస్థలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉన్నారా..?

మల్హర్‌రావు, జనవరి 3, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు శివారులోని చిన్న చెరువు నుంచి యదేచ్ఛగా అక్రమంగా మట్టి తరలిస్తున్న కానీ ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు నిద్రావస్థ వీడడం లేదు. ఆయకట్టు రైతులు అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా చిన్న ఓదాల మండలంలోని మల్లారం సరిహద్దుల్లోని మానేరుపై ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చెక్‌డ్యామ్ నిర్మాణం గత రెండు సంవత్సరాలుగా నత్తనడకన సాగటమే కాక అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారు చెక్‌డ్యామ్ పనులు తూతుమంత్రంగా ఏపట్టడంతో ఇప్పటికే వరద ఉధృతికి గుర్రె చెక్ డ్యాంతో పాటు పంట పొలాలు కొట్టుకపోయాయి. గండిని పూడ్చడానికి, చెక్‌డ్యాం నిర్మాణం కోసం రహదారిని వేయడానికి అక్రమంగా చెరువు నుంచి అక్రమదారిని ఏర్పాటు చేసుకొని చెరువులోని మట్టిని జేసిబితో అడ్డుఅదుపు లేకుండా తవ్వకాలు చేస్తూ టిప్పర్ల ద్వారా యదేచ్ఛగా తరలిస్తున్నారు. ఇదే కాకుండా మల్లారం చిన్న చెరువును కొందరు అక్రమార్కులు చెరువు శిఖం భూములకు కబ్జా చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెరువును చదును చేసి కబ్జా చేస్తున్న అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు మాత్రం నిద్రావస్థ వీడటం లేదు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు.

# ఆరెల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతా

## - నాగుర్ల వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆరెల సంక్షేమం కోసం నిరంతరం పటుపడుతానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హన్మకొండలోని ఇందిరానగర్‌లో ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆరె కుల విద్యావంతుల వేదిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోన కమీషన్ ఛైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ హాజరయ్యారు. పలు హోదాలలో ఉన్నటువంటి విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులు కార్యక్రమానికి హాజరై వారి యొక్క



అభిప్రాయాలను పాటు పంచుకున్నారు. వచ్చిన అభ్యర్థితులచే నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లును గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరె కులస్తుల సంక్షేమం కోసం పాటుపడుతానని అన్నారు. విద్యావంతుల వేదికద ఆ్వరా కార్యక్రమాల్లో ముందుకు తీసుకుపోతున్నందున వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ మాట్లాడుతూ ఓబీసీ



కోసం అహర్నిషలు పాటు పడుతానన్నారు. ఓబీసీలో భాగంగా విద్యావంతులు వారి యొక్క సలహా సహకారాలు అందించాలని కోరారు. అనంతరం విద్యావంతుల వేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు, ఉద్యమ కమిటీ ఛైర్మన్ సోమిడి అంజన్‌రావు, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెండా రాజేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయిపూలే

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలోని వారి విగ్రహనికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం వారి విగ్రహం దగ్గరి పరిసరాలను రావుపద్మ, బిజెపి నాయకులు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, ట్రేడర్స్ సెల్ జిల్లా కన్వీనర్ పిట్ట భరత్, వివిధ డివిజన్ అధ్యక్షులు గొర్రె ఓంప్రకాష్, అనిశెట్టి, రంజిత్, కురిమిండ్ల



సదానందం, బిజెపి నాయకులు మందాటి వినోద్, కల్లూరి పవన్, అరణ్యరెడ్డి, శ్యామ్, రాజు, అశోక్, శివ, విజయ్, అరుణ్, నితిన్, అఖిల్, ధీరజ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీలో...

భారతదేశ తొలి ఉపాధ్యాయుని, కవి, సామాజిక విప్లవకారిని రచయిత, సామాజిక విప్లవ జ్యోతి మత సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎస్‌డీఎల్‌సీలో పూలే పుణ్య



దంపతుల విగ్రహాలకు పూలమాలలు ఏవసి ఘనంగా నివాళ్లు అర్పించారు. దేశంలో ప్రతి యువత పూలే దంపతుల ఆలోచన విధానంతో చదువుపై దృష్టి సారించి అణగారిన సమాజానికి తనవంతు తోడ్పాటునందించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, జెఏసీ ఛైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తరాల సందీప్, బండి అశోక్, జట్టి విక్రమ్, నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పూజకు హాజరైన మంత్రులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ బీఆర్ఎస్ నాయకులు తలాసిని సాయి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆదర్శనగర్, ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో భారీ ఎత్తున నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి హాజరై ఆశీస్సులు తీకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, సీఎస్ సోమేష్‌కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, వైద్య ఆరోగ్య మౌలిక



సదుపాయాలు, సంస్థ ఛైర్మన్ ఎర్రళ్ల శ్రీనివాస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే పురస్కార్ అవార్డుకు ఎంపికైన ప్రొఫేసర్ షమిత

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గత పది సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజ శ్రేయస్సే ధ్యేయంగా విశేష కృషి చేస్తున్న కవులకు, కళాకారులకు రచయితలకు విద్యావేత్తలకు డాక్టర్స్‌కి ప్రజల మన్ననలు పొందిన పోలీసులకు సినీ కళాకారులకు యువజన సంఘాలకు, రక్తదాతలకు యూనివర్సిటీ ప్రొఫేసర్‌కి స్వచనంచద సేవా సంస్థలకు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులకు జిల్లా రాష్ట్ర స్థాయి పురస్కారాలతో గౌరవించాలన్న గొప్ప ఆశయంతో ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరిస్తుంది. మదర్ ఫౌండేషన్ అందులో భాగంగా సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆడపిల్లల చదువు కోసం విద్యార్థుల



విద్యాభివృద్ధికి అహర్నిషలు కృషి చేసూ నిరంతరం పాటుపడుతున్న మహిళా చైతన్యమూర్తి, కాకతీయ విశ్వవిద్యాలయంలో జంతుశాస్త్ర విభాగంలో వివిధ హోదాల్లో పనిచేసి ప్రస్తుతం అక్కడమిక్ ఆడిటర్ డీన్‌గా పనిచేస్తూ సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసినటువంటి, జంతు శాస్త్ర విభాగం ప్రొఫేసర్ డాక్టర్ షమితని సావిత్రిబాయి పూలేకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇట్టి అవార్డును మదర్ ఫౌండేషన్ యొక్క వార్షికోత్సవ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ సలహాదారు ప్రొఫేసర్ గణపతిశర్మ, రాష్ట్ర వైద్య కన్వీనర్ డా. పాంచాల్‌రాయ్, శ్రీనివాస రామానుజన్, ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ అమరేష్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త ఈవీఎంలను భద్రత పక్కాగా చేపట్టాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కొత్త ఈవీఎంలను భద్రత పక్కాగా చేపట్టాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు గోపి, రాజీవ్‌గాంధీహనుమంతులు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఏనుమాముల మార్కెట్ వరంగల్ నందు కొత్త ఈవీఎంలు భద్రపరిచే చర్యలో భాగంగా సబందిత గోడౌన్లను ఉమ్డఇ జిల్లా కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశానుసారం కొత్త ఈవీఎంలు వరంగల్ జిల్లాకు(1083) బ్యాలెట్ యూనిట్లు, 1083 కంట్రోల్ యూనిట్లు కేటాయించబడినందున ప్రస్తుతము పాత ఈవీఎంలు నిల్వ ఉన్న గోదాం(09ఏ) అండ్ (9బీ) సరిపోయినందున ఇరు జిల్లాల కలెక్టర్లు సంయుక్తంగా పరిశీలించి 12వ నెంబర్ గోదాం వరంగల్ జిల్లా కొరకు 9వ నెంబర్ గోదాం హనుమకొండ జిల్లా కొరకు, ఈవీఎంలు నిర్వ చేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులు మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే పూర్తి చేయవలిసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో మహేందర్‌జి, ఇరు జిల్లాల తహసీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేద్దాం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్ష జరిగేలా గ్రామ సర్పంచ్, అధికారులు, బాధ్యతగా తీసుకోవాలని గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కంటివెలుగు రెండో రాష్ట్ర స్థాయి విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధళు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. మొదటి కంటి వెలుగు కార్యక్రమం చాలా విజయవంతం అయిందన్నారు. ఈ సారి దానిని మించి విజయవంతం చేసేందుకు, సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు, అధికారులు, డిఆర్‌డిఏ విభాగం కలిసి పని చేయాలన్నారు. కంటి వెలుగు క్యాంప్ జరిగే రోజు వీరంత అక్కడు ఉండాలని కంటి వెలుగు నిర్వహించేందుకు గ్రామంలో కావాల్సిన వసతులు దగ్గరుండి కల్పించాలని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ పంచాయతీ అధికారులు, నేతలు, ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకొచ్చి పరీక్షలు చేయాలన్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతనిధులు, నాయకులు, అధికారులతో సమావేశం పెట్టి సమన్వయం చేయాలన్నారు.

## ఇండియన్ కాంగ్రెస్ సైన్స్‌కు ఆచార్య మల్లారెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 3 ప్రభాతవార్త :



కేయూ గణితశాస్త్ర ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డి నాగపూర్‌లో జరిగే 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని డబుల్ పోరోసిటీ ఇన్‌సాలిడ్స్ అనే అంశంపై మాట్లాడుతారు. పదివేల మంది దేశవ్యాప్త సైంటిస్టులు ఇంజనీర్లు, డాక్టర్లు మాత్రమే పాల్గొనే ఈ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆచార్య పి.మల్లారెడ్డికి అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.




## నర్సింహారెడ్డి జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జనవరి 3, ప్రభాతవార్త

విప్లవాలకు మారుపేరైన బీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి జయంతి వేడుకలను



విజయవంతం చేయాలని ఎంసిపిఐయు మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. విప్లవ వీరుడు బీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వేడుకలు హైదరాబాద్‌లో ఈ నెల 9న నిర్వహించామన్నారు. ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నర్సింహారెడ్డి ఎల్లప్పుడు పేద వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కృషి చేశాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తమవంతు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, వెంకటరెడ్డి, స్రవంతి, కళ, సాంబయ్య, అచ్చునాయక్, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు

చెన్నారావుపేట, జనవరి 3, ప్రభాతవార్త

చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత





ప్రతిపాధికన వైద్యాధికారుల నియామకం చేపట్టింది. ఇందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పీహెచ్‌సిలో పనిచేసిన డాక్టర్ సరోజనతో పాటు వరంగల్ కీర్తినగర్‌లోని యూపిఎస్‌లో పనిచేసిన డాక్టర్ సుమన్‌లు చెన్నారావుపేటకు నియమితులయ్యారు. ఈ మేరకు వారు ఇరువురు ఉత్తర్వులు అందుకొని పిఎస్‌కు చేరుకొని విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వారిని పిహెచ్‌సి సిబ్బంది కలిసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యా ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా చూస్తామని సిబ్బంది సహకారంతో మెరుగైన వైద్య సేవలందిస్తామన్నారు.

## బాదిత కుటుంబానికి చెక్కు పంపిణి

చెన్నారావుపేట, జనవరి 3, ప్రభాతవార్త

మండలంలోని బోడమాణిక్యతండాలో బాదిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్ మంగళవారం చెక్కును అందించారు. గ్రామానికి చెందిన బోడ వస్రాం అనారోగ్యానికి గురై ఆర్ధిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో బాదితుడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు ప్రభుత్వం మంజూరి చేసిన రూపాయలు రెండు లక్షల చెక్కును వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోడ శ్రీనివాస్, బోడ రాజన్న, భూక్య రవి, బోడ లక్ష్మణ్, బోడ సువాళి తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షల నేపథ్యంలో ఒకరు దారుణ హత్య

**హతమార్చి బావిలో పడేసి పరారైన నిందితుడు**

**నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన**

**భారీగా తరలివచ్చిన పోలీసులు**

**లింగగిరిలో వెలుగు చూసిన ఘటన**

చెన్నారావుపేట, జనవరి 3, ప్రభాతవార్త

వ్యవసాయ బావి వద్ద గతంలో ఉన్నటువంటి పాత గొడువల నేపథ్యంలో ఓ వ్యక్తి దారునంగా హతమైన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో సోమవారం రాత్రి నెలకొంది. కుటుంబ సభ్యులు, పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని క్రాస్‌రోడ్డుకు చెందిన జంగిలి పెద్ద రాజు(45) అనే రైతు తనకున్న వ్యవసాయ భూమిని నమ్ముకొని పంటను సాగుచేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇదే క్రమంలో తన వ్యవసాయ భావి వద్ద ఆనుకొని ఉన్న మరో ఇదే గ్రామానికి చెందిన మరో రైతు దాసరి మార్కెండేయ అనే వ్యక్తితో గతంలో గొడవలు జరిగాయన్నారు. సాగునీటి విషయంతో పాటు గట్ల వద్ద గొడవలు రాగా పలుమార్లు గ్రామ పెద్దలు పంచాయతీ చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.

**హతమార్చి బావిలో పడేసి....**

కాగా రోజు మాదిరిగానే రైతు పెద్ద రాజు తన బావి వద్ద పంట చేనుకు నీళ్ల పెడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఇరువురి మధ్య గొడవ జరిగిందన్నారు. దీంతో క్షణికావేశానికి లోనైనా మార్కెండేయా తన వద్ద ఉన్న వ్యవసాయ పనిముట్లతో తలపై బలంగా చితకబాదాడన్నారు. దీంతో తల పగిలికి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. చనిపోయినా పెద్ద రాజును ఎవరు గమణించకుండా అదే బావిలో పడేసి ఇంటికి చేరుకున్నాడన్నారు. కాగా రాత్రి అయినప్పటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు చేరుకొని వెతక సాగారు.

**రాత్రంతా ఘటన స్థలంలోనే పోలీసులు....**

స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్‌ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వెంటనే గ్రామానికి చేరుకున్నారు. గొడవ జరిగిన బావి వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. వ్యవసాయ బావి వద్ద రక్తపు మరకలు ఉండటాన్ని గమనించిన పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. స్థానిక గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, వార్డు సభ్యుడు పర్కాల రాజన్న సహాయంతో తదితరుల సహకారంతో వ్యవసాయ బావిలో నీటిని తొలగించారు. తెల్లవారు జామున శవం కనిపించడంతో ఏమాత్రం ఆలస్యం చేయక వెంటనే పోలీసులు శవాన్ని పోస్టుమార్టంకు తరళించారు.

**న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన...**

కాగా పోస్టుమార్టం అనంతరం శవంతో గ్రామానికి చేరుకున్న కుటుంబ సభ్యులు బందువులు ఆందోళనకు సిద్దమయ్యారు. హత్యకు కారకుడైన నిందితున్ని కఠినంగా శిక్షించాలంటూ ఆందోళన కొనసాగించారు. లింగగిరి క్రాస్‌రోడ్డులో ఆందోళన కారులతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని వారు అక్కడే కూర్చుండిపోయారు. పుట్టెడు దు:ఖంలో బందువులు సైతం పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. మృతుని భార్య ఇద్దరు కుమార్తెల రోధన పలువురిని కంటతడి పెట్టించింది. సుమారు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగింది.

**భారిగా మొహరించిన పోలీసులు....**

కాగా ఈ ఘటన నేపథ్యంలో నర్సంపేట ఏసిపి సంపత్‌రావు, నెక్కొండ, నర్సంపేట సీఐలు హతిరామ్, పులి రమేష్, వివిధ మండలాల ఎస్‌ఐలు పర్వీనా, సురేష్, రవీందర్, పోలీస్ సిబ్బంది తరళివచ్చారు. ముందుగా నింధితుడి ఇంటికి చేరుకుంటున్నారనే సమాచారంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం క్రాస్‌రోడ్డులో ఆందోలన చేస్తుండగా పోలీసులంతా అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. అయినప్పటికి బందువులు ధర్నా రాస్తారోకో కొనసాగించారు. చివరికి ఏసిపి జోక్యంతో బందువులు శాంతించగా తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇవ్వగా అతి కష్టంతో పోలీసులు వాహనాన్ని నడపుకుంటూ శవాన్ని ఇంటికి తరళించారు. కాగా బాదితుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.





మృతుడి పాస్‌ఫోటో





## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

నర్సంపేట, జనవరి 03, ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పెట్టుబడులు పంటలను పండించి మార్కెట్కు తీసుకువస్తే మధ్యదళారులు దోపిడి రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. కనీస మద్దతు ధరలు కూడా పెట్టకపోవడంతో పెట్టిన పెట్టుబడులు రాక చేసిన అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయనీ అన్నారు. ఈ మధ్యకాలంలో మిర్చి, పత్తి రైతులు విపరీతంగా పెట్టుబడులు పెట్టి అనేక రకాల వైరస్లకి పంటలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రైతులుచ పండించిన ఈ క్రింది విదంగా మద్దతు రేట్లు పత్తికి క్వింటాల్కు 15000 మిర్చి సన్నరకంకు 30000, 40,000, 50,000 పల్లికాయ క్వింటాల్కు 12000 మక్కలు క్వింటాళ్కు 3500 పసుపు క్వింటాల్కు 15000 వరి ధాన్యం సన్నరకం 3000 దొడ్డు రకం 2800 మద్దతు ధరలను కేటాయించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, జిల్లా నాయకులు శివరాత్రి కుమార్, ఎలకంటి కుమారస్వామి, అజ్మీర్యపూల్యా, అజ్మీర శివరాం, బి.సారయ్యా, ఎస్.వీరన్న, సదర్ లాల్, గొర్రె మొగిళి, కే.సురేష్, ఏ.లక్ష్మినారాయణ, పిండి బాలకమురు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రోడ్లు, సైడు కాలువల పనులు ప్రారంభించిన చైర్మన్

నర్సంపేట, జనవరి 3, ప్రభాతవార్త

పట్టణంలోని 24వ వార్డులో అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధుల నుండి మంజూరు అయిన నిధులతో సైడు కాలువలు, సీసీ రోడ్లు నిర్మించుటకు భూమిపూజ చేయడం, 7వ వార్డులో, 4.24 లక్షలతో, సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణం, 12 వార్డులో 4.28 లక్షలతో సీసీ రోడ్డు,, సైడు కాలువల నిర్మాణం, 17వ వార్డులో సైడు కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిగాల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కౌన్సిల్ సభ్యులు 7వ వార్డు కౌన్సిలర్ మినుముల రాజు, 12వ వార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్‌పాషా, 17వ వార్డు కౌన్సిలర్ గోల్యా, బోడ, ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి రామసహాయం, మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, ముస్పిల్ ఎఇ శాంతిస్వరూప్, సుష్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ములుగు మండల కృత్యమేళ




## హాజరైన ఎమ్మెల్సీ, డీఈఓ, ఎంపీపీలు

## రికార్డుస్థాయిలో 270 రకాల టిఎల్ఎంలు ప్రదర్శన

*ములుగు, జనవరి 3, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్థాయిలోని విద్యార్థులకు భాష, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞాన శాస్త్రం పై అవగాహన కలి ్పంచేందుకు ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళను ఎంఈఓ సామల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 270 రకాల టిఎల్ఎం ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే సమయంలో టిఎల్ఎం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. టిఎల్ఎం ద్వారా విద్యార్థులు నేర్చుకున్న విషయాలు గుర్తుండి పోతాయని, తన జీవితంలో అన్వయించుకోగలుగుతారని అన్నారు. జిల్లా విద్యాశాఖా ధికారి జి. పాణిని మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహి ంచినటువంటి కృత్యమేళకు ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందించారు. ఉపాధ్యాయులు తయారుచేసి ప్రదర్శించిన ప్రదర్శనలు చూసి సంతృప్తిని వ్యక్తంచేయడంతో పాటు విద్యార్థులలో అభ్యసన సామార్థ్యాలు సాధించాలని కోరారు. క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశ్య ఫలితం విద్యార్థులకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. డిసిఇబి సెక్రటరీ విజయమ్మ మాట్లాడుతూ జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ నెల 6 వ తేదీన జిల్లా స్థాయి కృత్యమేళలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు నిర్మల హరినాథం పాల్గొన్నారు. కాగా మండల కృత్యమేళలో 20 ఎగ్జిబిట్‌లు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి.

**జిల్లా స్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్‌లు...**

ఆంగ్లం నుండి జంగాలపల్లి, ముద్దునూరి తండ, జాకారం, చిన్న గుంటూరుపల్లి, కాశిందేవిపేట, ప్రాథమిక పాఠశాలలు, పరిసరాల విజ్ఞాన శాస్త్రం నుండి దేవనగర్, దేవగిరిపట్నం, ములుగు, శ్రీరాములపల్లి, బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలు, గణితం నుండి జంగాలపల్లి, రామచంద్రాపూర్, బంజరుపల్లి, రహీంనగర్ తండా, కాశిందేవిపేట ప్రాథమిక పాఠశాలలు, తెలుగు నుండి శ్రీనగర్, బరిగెలపల్లి, కాశిందేవిపేట, దేవనగర్, పత్తిపల్లి ప్రాథమిక పాఠశాలలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.



## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

### బోధనాభ్యసన సామాగ్రిని వినియోగించాలి

### సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

*ములుగు, జనవరి 3, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహించాలని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ములుగు మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం మండలస్థాయి కృత్యమేళా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మొదట సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు సైతం కార్పోరేట్ స్థాయి విద్యనందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణబద్దులయ్యారని అందులో భాగంగానే తొలిమెట్టు కార్యక్రమం చేపట్టారని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు మన ఊరు – మన బడి కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనలో బోధనాభ్యసన సామాగ్రిని వినియోగించాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, ములుగు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండీ. ఇక్బాల్, ములుగు మండల నోడల్ అధికారి విజయమ్మ, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.




## నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

### సన్ రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

**ములుగు, జనవరి 3, ప్రభాతవార్త :** నిజమైన చదవుల తల్లి సావిత్రిబాయి పూలే అని, ఆమెను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సన్ రైజర్స్ హైస్కూలు కరస్పాండెంట్ పెట్టెం రాజు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర భ్ంగా పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆమె చిత్రప ్టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరికి విద్యనందించాలనే లక్ష్యంతో అందరి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిందని ఆయన అన్నారు. కోట్ల మందికి విద్యాదాత అయిందని, కుల మతాలకు అతీతంగా చదువును అందించిన పూలే దంపతులు చిరస్మీరణీయులని తెలిపారు. సావిత్రిబాయి తన భర్తకు తోడునీడగా ఉండటమే గాక స్వయంగా విప్లవోద్యమ నాయకురాలు అంటూ కీర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

### టిఎస్ క్లాస్ 4వ అసోసియేషన్ జిల్లా కమిటీ

**ములుగు, జనవరి 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యను తెలంగాణ క్లాస్ 4వ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు టి. జ్ఞానేశ్వర్, జిల్లా కార్యదర్శి పోలు రాజుల ఆధ్వర్యంలో సంఘం కమిటీ, సభ్యులు కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిసిఐవిఈసిఏ ములుగు జిల్లా అధ్యక్షులు రమేష్, కార్యదర్శి రామేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ఆగయ్య, ఐలమ్మ, సంయుక్త కార్యదర్శులు సిరాజ్, జైపాల్, కోశాధికారి రాజేందర్, ప్రచార కార్యదర్శి అఫ్సర్, కార్యనిర్వహణ కార్యదర్శి రాజేష్, ఆఫీస్ కార్యదర్శి అభిలాష్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే టిసిఐవిఈసిఏ సభ్యులకు మంజూరైన స్థల కేటాయింపుకు సంబంధించి మరొకసారి కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు.



## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

*వెంకటాపురం(నూగూరు),జనవరి03,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్దానిక మీసేవా కేంద్రం వద్ద మంగళవారం నాడు సావిత్రిబాయిపూలే జయంతి పురష్కరించుకోని వేడుకలు ఘనంగా నిర్వహించారు అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు .ఈసందర్భంగా మీసేవా నిర్వహకురాలు రోజా మాట్లా డుతూ సావిత్రిబాయి జీవితం సమాజానికి అదర్శం అని భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాద్యాయురాలిగా



విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసాం ్న్నారు.పీడిత ప్రజలు,స్త్రీల విద్యాకోసం అహర్నిషలు పాటుపడింది గుర్తుచేశారు.అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంపీణీ చేశారు ఈకార్యక్రమంలో చక్రి,కోటి మల్లిఖార్జున్,తిప్పనపల్లి రాంబాబు,మౌనిక ,సోని,నవీన్ పాల్గోన్నారు.

## పేదల పాలిట పెన్నిధి సీఎంఆర్ఎఫ్ పథకం

### బీఆర్ఎస్ మండల మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్

*ఏటూర్‌నాగారం, జనవరి 03, ప్రభాతవార్త:*

సీఎం ఆర్ఎఫ్ పథకం పేదలపాలిట పెన్నిధి అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పల్లా సమ్మయ్య అనారోగ్యానికి గురై వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి దరఖాస్తు చేసుకోగా ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కుసుమ జగదీష్ ప్రత్యేక చొరవతో రూ. 45 వేలు సీఎం రిలీఫ్ ఫడ్ చెక్కును మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ముఖ్య నాయ కులతో కలిసి మంగళవారం బాధితుడు పల్లా సమ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలలో ఏటూర్‌నాగారం మండల సమ్వయ బాధ్యులు ముడత ్నపల్లి మోహన్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ విజయ నాగ్‌రాజు, వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి,



రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలత, శ్రీనివాస్, కూనూరు అశోక్, తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణ మూర్తి, సర్దార్ పాషా, రాం నర్సయ్య, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్ర బాబు, మాజీ మండల అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎగ్గటి కోటయ్య, కాళ్ల రామకృష్ణ, భోజారావు, పాల్గొన్నారు.

## కృత్యమేళను విజయవంతం చేయాలి

### ఎంఈఓ సామల శ్రీనివాస్

### మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్

**వెంకటాపూర్, జనవరి 3, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలో ఈ నెల 4న బుధవారం ఏర్పాటు చేసిన కృత్యమేళను విజయవంతం చేయాలని ఎంఈఓ సామల శ్రీనివాస్, తొలిమెట్టు మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్ తెలిపారు. కృత్యమేళకు హాజరయ్యే ఉపాధ్యాయులు విధిగా పాఠశాలకు కనీసం 4 ఎగ్జిబిట్‌లకు తక్కువ కాకుండా టిఎల్ఎం లను తీసుకురావాలని వారు కోరారు. కృత్యమేళ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డీఈఓ జి. పాణిని, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత రవి, పోశాల అనిత వీరమల్లు, మండల కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషాలు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఉపాధ్యాయులు విధిగా సకాలంలో ఎగ్జిబిట్స్‌తో హాజరుకావాలని వారు సూచించారు.

# ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

**రఘునాథపల్లి, జనవరి3 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షతనలో మండలంలోని మండల క్లస్టరన ఇన్చార్జిలు తాటికొండ వెంకటేష్, ముక్క పరశురాములు, ధర్మ గ్రామాల వారీగా 200మంది ఒట్లకు గ్రామాల వారిగా ఇన్చార్జిలు, మండల ఇన్చార్జిలు గ్రామాలకు వెళ్లి మేకలగట్టు, జీటీతండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒకటవ స్థానంలో ఉందని గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లుతామని గ్రామ ప్రజలకు నాయకులు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని ప్రతి గ్రామంలో కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, వార్డుసభ్యులు, గ్రామశాఖ పార్టీ శ్రేణులు,పాల్గొన్నారు.



## మంత్రికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్



**రఘునాథపల్లి, జనవరి3 ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయారాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావును తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యతో కలిసి సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ న్యూఇయర్ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కొత్తసంవత్సరంలో ప్రతిపనిలో విజయాలు సాధించి అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నామాల బుచ్చయ్య, నాగేందర్, రాజు ఉన్నారు.

## గౌడ కార్పోరేషన్ ద్వారా గీతకార్మికుడికి చెక్కు పంపిణీ

**పాలకుర్తి, జనవరి3 ప్రభాతవార్త :**



మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పులినర్సయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు పడి తీవ్రగాయాలు కాగా బాధితునికి వైద్యఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా టాడి కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ.15వేల విలువైన చెక్కును మంగళవారం జనగామ జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్ నర్సయ్యకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మండలశాఖ అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, సంఘం నాయకులు మూల వెంకటేశ్వర్లు, సోమనారాయణ, పులి ప్రభాకర్, ఉప్పలయ్య, గిరగాని సమ్మయ్య, దామోదర్, యాదగిరి, యాకయ్య, కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకుర్తి, జనవరి3 ప్రభాతవార్త :**



పీఆర్టీయు మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పీఆర్టీయు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను గ్రామసర్పంచ్ వి.యాకాంతరావు నోడల్ అధికారి యాకయ్య ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బైకాని వెంకన్న, వడ్లకొండ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు సంఘం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు విజయకుమార్, శ్రీకాంత్రెడ్డి, శ్రీనివాసరావు, రాజిరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్రావు, ఏకాంబ్రం, ఆంజనేయులు, భీంరావు, నరసింహస్వామి, రాజేంద్రప్రసాద్, తిరుమల, సంధ్యారాణి, లీలారాణి, శారద, అన్నపూర్ణ, కవిత, మాధురి పాల్గొన్నారు.

## గంజాయి రవాణా దారులపై పీడీయాక్టు

**కొడకండ్ల, జనవరి3 ప్రభాతవార్త :**



పోలీస్స్టేషన్లో గత సంవత్సరం నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులైన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మాయిపేటకు చెందిన డ్రైవర్పనిచేసే సూర వెంకట్ (32), కొడిమ్యాల మండలం బోల్లమచెరువుకు గ్రామానికిచెందిన ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేసే కొమిరె రాములు(37)లపై వరంగల్ సీపీ ఏవి.రంగనాథ్ ఆదేశాలు జారీ చేయగా ఆయన ఉత్తర్వుల మేరకు పాలకుర్తి సీఐ డి.విశ్వేశ్వర్ నిందతులను చర్లపల్లి జైలుకు తరలించారు. ఈసందర్భంగా సీపీ గంజాయి సంబంధిత ఉత్పత్తులు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి వరంగల్ పోలీస్ కమిషనరేట్లో గంజాయి రహిత కమిషనరేట్గా చేయడం లక్ష్యమని తెలిపారు.

## మర్రిచెట్లను కాపాడుకోవాలి




**స్టేషన్ఘన్పూర్, జనవరి3 ప్రభాతవార్త :** మర్రిచెట్లు లేకపోతే దానిపై ఆధారపడి నివశించే ప్రాణుల మనుగడ దెబ్బతింటుందని వరంగల్ మేధిని సాంఘిక సేవాసంస్థ వ్యవస్థాపక కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. మర్రి చెట్లను కాపాడాలని ఆయన చేపట్టిన పాదయాత్ర మంగళవారం స్టేషన్ఘన్పూర్కు చేరుకుంది. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మర్రిచెట్టు ప్రకృతి సమతుల్యాన్ని కాపాడటంలోప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. మర్రి చెట్టులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఎలాంటి విపత్కర పరిస్థితులను కూడా తట్టుకుంటుందని తెలిపారు. ఇలాంటి మర్రి చెట్లను నరికివేయకుండా రక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి,వేణు, శ్రీను, యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి జయంతి వేడుకలు



**కొడకండ్ల, జనవరి3 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే వేడుకలు ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ భూక్య శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పసునూరి మధుసూదనన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళల వికాసం జరుగుతుందని నమ్మి తొలి ఉపాధ్యాయురాలుగా విద్యను బోధించి మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి దళిత బహుజన స్త్రీ జనోద్ధరణ కోసం తన జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు చెంచు రాజిరెడ్డి, గోపా నియోజకవర్గ కన్వీనర్ దేశగాని నాగరాజు, బాల్నె వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన విద్యుత్ ప్రమాదం

**రఘునాథపల్లి, జనవరి3 ప్రభాతవార్త :**



విధి ఆడిన వింత నాటకంలో మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన ఆవుల మల్లమ్మ దీనస్థితిగాథ. తాతముత్తాతల కాలం నుంచి గ్రామంలోని సర్దార్సర్వాయిపాపన్న కోట పక్కన నివాసం ఉండేవారు. ప్రకృతి పగబట్టి ఒక భాగన కోటకూలిపోగా అ ప్రమాదానికి సుమారు పది ఇండ్లు ధ్వంసం కాగా ప్రభుత్వం స్పందించి పునరావాసం కింద డబుల్బెడ్రూం ఇండ్లను మంజూరు చేశారు. ఇంతవరకు బాగానేఉంది. డబుల్బెడ్రూం ఇండ్లు నిర్మిస్తున్న స్థలంలో విద్యుత్ తీగలు అడ్డురావడంతో ఎన్నోసార్లు అధికారులకు వేడుకున్నా పట్టించుకోకపోవడంతో మంగళవారం 33/11కేవీ వైరు తెగిపడడంతో వైరుకింద పనిచేస్తున్న ఆవుల మల్లమ్మకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ తీగలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

**జఫర్గడ్, జనవరి3 ప్రభాతవార్త :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శవంతంగా తీసుకుని ఉన్నతమైన చదువులు చదువుకొని గొప్పగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్, ఎస్ఎస్యు జనగామ జిల్లా సెక్రటరీ జీడి అభిషేక్, మొకలిపెల్లి చక్రపాణి, వంగాల కుమార్, జీడి మనోజ్ పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, జనవరి3 ప్రభాతవార్త :** భారతీయ సామాజిక సంస్కర్త మహిళ విద్యాజ్యోతి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని వెల్ది గ్రామసర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్ది గ్రామపంచాయతీ ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిరతి, ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావ్పూలే భార్య, కులమతబేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్రెడ్డి, వార్డుసభ్యులు పెండ్లి లావణ్య, దర్శనాల రవి, బత్తిని మల్లేశ్, పెంతల బుచ్చిరెడ్డి, పెండ్లి వెంకట్రెడ్డి, ద్యావర మల్లయ్య, చెరుకు ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా, కారోబార్ కొయ్యడ భిక్షపతి సిబ్బంది పాల్గొన్నారు.




# భాయిపూలే జయంతి వేడుకలు

వరంగల్ ప్రభాతవార్త జనవరి3 :
వరంగల్ నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా శ్రీమతి సావిత్రి భాయ్ పూలే 192వ జయంతి వేడుకలు ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మేల్యే కంటెస్టెడ్ అభ్యర్ధి కుసుమ సతీష్ బాబు రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అచ్చ విద్యాసాగర్ లు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివళులు అర్పించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ సావిత్రి భాయ్ పూలే భారతా దేశ మొట్ట మొదటి మహిళ ఉద్యమకారిణిగా బాలికల విద్యాబివృద్ధి కోసం, మహిళల హక్కుల కోసం, పోరాడిన వీర వనిత అన్నారు. సతీ సహగ మనానికి వ్యతిరేకంగా సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, బడుగుబలహీన వర్గాల వారి శ్రేయస్సు కోసం, అగ్ర వర్ణలతో అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని కొనియాడారు. వితంతువుల మహిళల స్త్రీ విద్య కోసం తన భర్త మహత్మా జ్యోతిరావు పూలేతో పాటు కలిసి అహర్నిశలు శ్రమించిన వీరి జీవిత చరిత్రను ప్రభుత్వం వెంటనే పాఠ్యఅంశాల్లో చేర్చి భావి తరాల విద్యార్థుల్లో స్పూర్తిని నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం, హరిశంకర్, జిల్లా ఉపాధ్యాక్షులు రఘునా రెడ్డి, తూర్పు అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త, అధికార ప్రతినిధి మార్టిన్ టూథర్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, బిజేవైయం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న, ఎస్సీ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, ఓబిసీ మోర్చ జిల్లా పతాధికారులు ముంద్రాతి వెంకటేశ్వర్లు, కోట సతీష్, జెట్లింగ్ శివప్రసాద్, దొంగల కుమారస్వామి, ఆడెపు రమేష్, కాంపెల్లి రాజేషే, బైకాని శ్రీధర్, రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్, మజ్దూర్ సెల్ కన్వీనర్ చింత రాజు, మహిళ మోర్చా నాయకురాలు బండి సుజాత, బిజెవైయం జిల్లా నాయకులు దిలీప్, నాగరాజు, నవీన్ డివిజన్ నాయకులు కూచన కోటేశ్వర్ రావు, ప్రభాకర్ గుప్తా, కండగట్ల మల్లికార్జున్, సతీష్, యోగ భాస్కర్, మండి నరేష్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



ఎల్కతుర్తి ప్రభతవార్త జనవరి 3:
మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సావిత్రి భాయి 191వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు అంబలా మహేష్ మాట్లాడుతూ జనవరి 3న చదువు తల్లి సావిత్రి భాయి పూలే జయంతి వర్ధంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. భారతీయ మొదటి మహిళ విద్యా వేత్త అమ్మ సావిత్రి భాయి పూలే వచ్చే వరకు భారతీయ సమాజంలో మహిళలకు మనుధర్మశాస్త్రం చదువును నిషేధించి కేవలం పిల్లల్లను కనే యంత్రాలుగా వంటింటి బానిసలుగా ఉన్న కాలంలో మనుధర్మశాస్త్రన్ని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి, మహిళా హక్కుల కోసం నిలబడే వీరవనితలను తీర్చి దిద్దిన ధీరవనిత సావిత్రి భాయి పూలే. అనగారిన వర్గాల సేవకు పిల్లలు పుడితే లక్ష్య సాధనకు ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని కొట్లాది మంది భారతీయులే తన కుటుంబ సభ్యులుగా భావించిన మాతృమూర్తి సావిత్రి భాయి పూలే. స్త్రీలకు విద్య హక్కు కోసం, సతీ సహగమనపు దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమ సేనాని. స్త్రీలను సమీకరించి చదువు నేర్పి, స్త్రీ స్వయం ఆత్మగౌరవంతో నిలబడే జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి సావిత్రి భాయి పూలే. అని కొనియాడారు.

## సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు

### -పాల్గొన్న మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘాలు



పోచమ్మమైదాన్, జనవరి 3, ప్రభాతవార్త
సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మహానీయులు జ్యోతిరావుపూలే సాయిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాలు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బొట్ల భిక్షపతి మాదిగ ఎంఆర్‌పీఎస్, జేఏసీ అధ్యక్షులు పి గౌరీ శంకర్ సింగారుపు బాబన్న సీఐటీయు జిల్లా కోశాధికారి, బొట్ల రమేష్ కోశాధికారి అడ్వైజర్ ఆరూరి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కుల రాజేష్ బిల్ కలెక్టర్ సంఘం రఘు, మూర్తి రాజు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మత పరమైన దాడులు.. దేశ సమైక్యతకు భంగం..



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని వాసవి కాలనీలో మానవ హక్కులు నేర నిరోధక సంస్థ ప్రతినిధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు భంగం కలిగే విధంగా మతపరమైన దాడులు జరుగుతున్నాయని దీన్ని ప్రజా సంఘాలు ఖండించాలని మానవ హక్కుల నేర నిరోధ సంస్థ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ పిలుపునిచ్చారు. మానవ హక్కులు నేర నిరోధక సంస్థ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ నేషనల్ క్రిస్టియన్ రైట్స్ ఫెడరేషన్ బాధ్యులు జన్ను అబ్రహం రాష్ట్ర అధ్యక్షులు, కే. కరుణాకర్ జూపాక యాకూబ్ యహూ శివ జాన్ మార్క్ తదితరులు పాల్గొన్నారు. చట్టం ముందు అందరూ సమానం చూడాల్సిన ప్రభుత్వం చట్టం తన కర్తవ్యాన్ని నిర్వహించడం లేదు, ఉత్తర్ ప్రదేశ్ చత్తీస్‌ఘడ్ కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్‌గడ్‌లోని ఆదివాసుల పేరుతో ఆర్‌ఎస్‌ఎస్‌దాని అనుబంధ సంస్థలు చర్చిలపై క్రైస్తవుల పైన చేసిన, చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ అబ్రహం ఇబ్రాయిల్, జోసఫ్, గాబ్రియల్, థామస్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమార్



వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి 3:
ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ టి.విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం దినసరి తనికీల్లో భాగంగా హన్మకొండ పరిధిలో రెండు సంవత్సరాలుగా నెంబర్ ప్లేటు లేకుండా టీఆర్ నెంబర్‌తో తిరుగుతున్న వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ టీ.విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ సీపీ.ఎ.వి.రంగనాథ్, అడిషనల్ డీసీపీ కె.పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు మొట్ట మొదటి సారిగా నంబర్ ప్లేట్ లేని వాహానాదారుని పై చీటింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు. వరంగల్ శివనగర్ కు చెందిన సుద్దా వికాస్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోకుండా టీఆర్ నెంబర్ వేసుకుని రెండు సంవత్సరాలుగా నగరంలో తిరుగుతున్నాడు. పోలీసులకు పట్టుబడ్డ సమయంలో దాట వేస్తూ తప్పించుకుని తిరుగే క్రమంలో హన్మకొండ చౌరస్తాలో పట్టుకుని ఐపీసీ 420,511 సెక్షల్ల కింద చీటింగ్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇక పై నగరంలో ఏ వాహనం అయినా నెంబర్ లేకున్నా, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసినా ఇతరుల నెంబర్లు వేసుకుని తిరిగినా చీటింగ్ కేసులు తప్పవని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న వాహానాన్ని ఆర్డీవో కార్యాలయానికి అప్పగించామని అన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

### మామునూర్ ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్



వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి1:
రహదారిపై వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రాత ప్రమాణాలు పాటించాలని మామునూర్ ఇన్స్ పెక్టర్ వి.కాంతి కుమార్ అన్నారు. మంగళవారం మామునూర్ ఏసిపి నరేష్ కుమార్ ఆదేశాల మేరకు మామునూర్ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన జాతీయ రహదారిలో పలు చోట్ల భారీగా ప్రమాదాలు జరుగుతున్నా ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో బొల్‌గార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ క్రాంతి మాట్లాడుతూ జాతీయ రహదారి పై ప్రమాదాలు జరగకుండా సుమారు 200కు పైగా బొల్‌గార్డ్స్ ఏర్పాట్లు చూసినట్లు తెలిపారు. వాహనదారులు ప్రయాణించే సమయంలోనిర్ణీత వేగంలో ప్రయాణిం చాలని ట్రాఫిక్ రోడ్డు భద్రతా నియమాలు పాలించాలని కొరారు. మామునూర్ స్టేషన్ పరిధిలలో ప్రమాధాలు నివారించడానికి, నేరాల నియంత్రణ గురించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని దానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## సావిత్రి భాయి పూలే జయంతి ఉత్సావాలు



ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 3:
మండలంలోని సూరారం గ్రామ శివారులో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ నాయకులు మనోహర్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివాని విద్యావేత్తగా చదువుల తల్లి అని కొనియాడారు ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య ఎల్కతుర్తి అధ్యక్షురాలు మర్రి పెల్లి తిరుమల, గడ్డం లలిత పూలమాలవేసి జయంతి ఉత్సా వాలను ప్రారంబించారు. ఆమె భారత దేశానికి మొదటి ఉపాధ్యయురాలుగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు పూలే దేశానికే ఆధర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్, నిమ్మల మనోహర్, సూర మొగిలి, జాన రాజమ్మ, శ్రీమతి పోషయ్య, కర్రె మధుకర్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాకలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం వెనుక భద్రపరిచిన ఎన్నికల



ఈవీఎం మిషన్ల గోదాంను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడునెలలకు ఒకసారి సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం మిషన్ల గోదాములను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటుగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఈఆర్వోలు మధుమోహన్, కృష్ణవేణి, రాధిక ఎన్నికల పర్యవేక్షకులు పి.శ్రీనివాస్, అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

## కలెక్టర్, అదనపు కల్టెర్లకు శుభాకాంక్షలుతెలిపిన హాస్టళ్ల వార్డెన్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లను జనగామ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ



హాస్టళ్ల వార్డెన్లు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం కల్పించిన విధంగా హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వస్తువులు అందించి చదువులో ప్రతిభ కనబరిచే విధంగా వసతి గృహాల అధికారులు పనిచయాలని, వసతి గృహాల్లో ఉన్న పిల్లలను సొంత పిల్లల్లా చూసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొర్నెలియస్, బీసీ వెల్ఫేర్ అధికారి బి.రవీందర్, సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొడకండ్ల, జనవరి3 ప్రభాతవార్త :

పీఆర్‌టీయుటీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎమ్మార్వో చంద్రమోహన్ చేతులమీదుగా క్యాలెండర్‌ను విష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ పాఠశాలలకు క్యాలెండర్లను పంపిణీ చేయశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీయుటీఎస్ మండలశాఖ అధ్యక్షులు రామవోజల అనిల్, ప్రధాన కార్యదర్శిగడ్డం చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి కుంచం కిష్టయ్య, జిల్లా కార్యదర్శి దోర్నమ ప్రభాకర్ పాల్గొన్నారు.



## విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయాలి

### -జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

జనగామ టౌన్, జనవరి3 ప్రభాతవార్త :

స్థానిక జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో జనగామ జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి గోపాల్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి యువజనోత్స వాలు, వివేకానందుని జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలోని సృజనాత్మకతను బయటకు తీసి సమాజం మంచికి దారితీస్తుందన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అదను కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ యువజన ఉత్స వాలలో అధిక సంఖ్యలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మీయొక్క ప్రతిభా పాటవాళ్లను సమాజానికి ఉపయోగపడేవిధంగా మున్ముందు భవిష్యత్‌లో భారత మాతసేవ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జనగామ జిల్లానుంచి ఆరువందల మంది విద్యార్థులు, వందమంది ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి పాల్గొన్నారు. ఈ పోటీల్లో జానపద నృత్యాలలో తెలంగాణ మోడల్‌స్కూల్ వెల్ది మొదటి బహుమతి పొందగా, తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల స్టేషన్‌ఘన్‌పూర్ (బాలుర)కు రెండవ బహుమతి పొందారు. జానపద గీతాలలో భాగంగా తెలంగాణ సాంఘిక రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికల పాలకుర్తికి మొదటి బహుమతి రాగా, స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన తెలంగాణ మోడల్‌స్కూల్‌కు రెండవ బహుమతి లభించింది. వక్తృత్వ పోటీల్లో స్నేహిత మహాత్మాజ్యోతిరావు పూలే బచ్చన్నపేట, కె.అనూష బహుమతులను అందుకున్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, నాగరాజు, రమాదేవి, మనోజ్‌కుమార్, కల్పన, సత్య, విజయలక్ష్మీ, ప్రియదర్శిని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.



## కేసీఆర్ ఖేల్ ఖతం... దుకాన్ బంద్..

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి3 ప్రభాతవార్త :

సర్పంచ్‌లను గోసపెడుతున్న సీఎం కేసీఆర్ ఖేల్ ఖతం దుకాన్ బంద్ కావడం ఖాయమని టీపీసీసీ మాజీ కార్యదర్శి చేపూరి వినోద్ విమర్శించారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు పంపించిన రూ.35వేల కోట్లను కేసీఆర్ పోర్జరీ సంతకం చేసి తన ఖజానాకు మళ్లించుకున్నాడని ఆరోపించారు. నిధులు లేక రాష్ట్రంలోని సర్పంచ్‌లు అరిగోస పడుతుంటే సీఎం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటన్నారు. అప్పులుచేసి గ్రామంలోని పలు అభివృద్ధి పనులు చేస్తే నిధులు రాక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర సర్కారు చోద్యం చూస్తుందన్నారు. తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ తన ఖజానాకు కాపలా ఉంటున్నాడని ఎద్దేవా చేశారు. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చి దానిని భజన పార్టీగా చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి తన ఖజానా నింపుకుని కేంద్రంలో చక్రం తిప్పుతానని ప్రగల్బాలు పలుకుతున్న కేసీఆర్‌కు పతనం మొదలైందని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం సర్పంచ్‌లంటే రాష్ట్రంలోని మొత్తం జనాభా అని వారి ఉసురు పోసుకుంటున్న కేసీఆర్‌కు రానున్న రోజులలో భంగపాటు తప్పదన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ స్పందించి సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని వినోద్ హెచ్చరించారు. కార్యక్రమంలో జీడి రామచందర్, చేపూరి ప్రభాకర్, జీడి స్వామి, సుదర్శన్, సన్నీ పాల్గొన్నారు.



## ఆధునిక విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుంది

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి3 ప్రభాతవార్త :

డివిజన్‌కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి నాయక్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1831, జనవరి 3నాడుసావిత్రి బాయి పూలేజన్మించారని, ఆమె ఒక గొప్ప సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని కొనియాడారు. ఆమెనిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావ్‌పూలే సతీమణి అని గుర్తుచేశారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె సేవలు మరువరాదని తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ కుమార్తె చిన్నారి అభినయశ్రీకి ఉపాధ్యాయులచే అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలోఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, నోడల్ అధికారి అజమోయినుద్దీన్, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షులు బొంకూరి మహేష్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రమేష్, సురేష్, శర్వాని, రమాదేవి, సునీతా, ఎంఆర్‌సి సిబ్బంది గిరి, రమేష్ పాల్గొన్నారు.



## టార్పలిన్‌స్టాక్ తనిఖీచేసిన అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

జనగామ టౌన్, జనవరి3 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొత్తగా కొనుగోలు చేసిన టార్పలిన్‌లను, వాటి నాణ్యతను మంగళవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ సందర్శించి పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో టెండర్ ద్వారా 950టార్పాలిన్‌లను కొత్తగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయో కమిటీ కన్వీనర్ నాగేశ్వరశర్మ సభ్యులతో కలిసి తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో టెండర్ ద్వారా 950 టార్పలిన్స్ కొనుగోలు చేయడం జరిగిందని, జనగామకు 550 కేటాయించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు, పొడవు, వెడల్పు, బరువు, మార్కెట్ కమిటీ పేరు, సరఫరా చేసునతన్న కంపెనీ పేరు తదితర అంశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కమిటీ కన్వీనర్ నాగేశ్వర శర్మ, సభ్యులు డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎంసివిల్ సప్లయ్ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ కార్యదర్శి జీవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రఘునాథపల్లి, జనవరి3 ప్రభాతవార్త :

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిడిగొండలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన వాతాల నర్సయ్య (48) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో ఆరోగ్యం సహకరించకపోవడంతో కూలీపనులకు వెళ్లకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య స్వప్న,కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# స్త్రీ విద్య వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే

**-ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

*కాటారం, జనవరి 3, ప్రభాతవార్త*

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు





చేసుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఆడపిల్లలు చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థానంలో ఉండగలరని ఆకాంక్షించి ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిన ఘనత సావిత్రిబాయికే దక్కుతుందన్నారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, బాంపెల్లి రాజేందర్, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, చీమల వెంకటస్వామి, లచ్చిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-గిరిజన గురుకుల బాలుర కళశాల ఆధ్వర్యంలో...**

కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చదువుల తల్లి సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.శ్రీలత, కే.సంధ్యా రాణి, వి.లక్ష్మీ, ప్రియాంక, కె.స్వప్న, కె.సమ్మక్క, జి.రాకేష్, ఏ.రజనీకాంత్, జి.కిషన్, పిడి మంతెన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**-బిఎస్పి ఆధ్వర్యంలో..**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే 192వ జంతి వేడుకలను కాటారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిఎస్పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, యువైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పక్కల బాపు, బిఎస్పి కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం మండలకేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వక్కల పడువలి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రత్నం సుబద్ర-సడువలి, సర్పంచ్ జాడీ రాజయ్య, ఉపసర్పంచ్ వేముల మధూకర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనువ వెంకటయ్య, బిసిసెల్ రంగు రవీందర్, సీనియర్ నాయకులు లింగమల్ల దుర్గయ్య, మేకల మల్లయ్య, పుట్టల వెంకటేష్, ఏనుగు రాజేందర్, బోడ సదయ్య, జాటోత్ రాజు నాయక్, బౌతు స్వామి, తోట కిష్టయ్య, తోట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



**పలిమెలలో..**

బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పలిమెల మండలం సర్వాయిపేట గ్రామంలో బిఎస్పి మండల అధ్యక్షుడు కల్లూరి వెంకట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈకార్యక్రమంలో సర్వాయిపేట సర్పంచ్ జనగామ సమ్మక్క, బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి జనగామ రామ్మూర్తి, బిఎస్పి నాయకులు చిలుముల భిక్షపతి, నరసింగరావు, లక్ష్మీపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యనే

**-సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఆర్థికంగా కుంగీస్తున్న ప్రభుత్వం**

**-బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న వైనం**

**-మహజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్**

*కాటారం, జనవరి 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చిదినేపల్లి ఉపసర్పంచ్ బాల్నే తిరుపతి ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మహజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో స్మశాన వాటికలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డుల పేరల్ల మీద సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను ఆర్థికంగా కృంగదీసి మనోవేదనకు గురి చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికల నిర్మాణంకై



సర్పంచ్, ఉపసర్పంచ్‌ల మెడ మీద కత్తి పెట్టి పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుండగా చిదినేపల్లి ఉపసర్పంచ్ బాల్నే తిరుపతి, అతని భార్య సరిత ఆత్మహత్య చేసుకున్న విసం జగమెరిగిన సత్యం అని అన్నారు. ఈసంఘటనపై బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతి తెలిపినట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాల్నే తిరుపతి కట్టించిన రైతువేదిక డబ్బులు, సెంట్రల్ లైటింగ్ డబ్బులు నయ పైసతో సహ ఆకుటుంబానికి చెల్లించి వారి ఇద్దరి కుమార్తెలను ప్రభుత్వమే ఆదుకొని రూ.50లోల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏసర్పంచ్‌ని ఉపసర్పంచ్‌ని పలకరిస్తే వారి ఆవేదన వర్ణనాతీతంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈవిషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, చిన్నచితక కాంట్రాక్టర్‌లతో ఐక్య సంఘటన ఏర్పాటు చేసి ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కండ్లుండి చూడలేని కబోదిలా అధికారులు, పరిపాలన యంత్రాంగం వ్యవహరిస్తోందన్నారు. వారి మరణానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం దగ్గరలోనే ఉందని హితవు పలికారు. వారితో పాటు ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, జిల్లా కో-ఆర్డినేటర్ బొల్లి బాబు, జిల్లా కో-కన్వీనర్ బట్టు విజయ్ కుమార్, తూటిచర్ల దుర్గయ్య, సిరిపంగ చంటి, నిఖిల్, కనకం సారయ్య తదితరులు ఉన్నారు.

## కాటారం వార్త

## గిరిజన బాలికల విద్యార్థినీల సమస్యలను పరిష్కరించాలి

**-ఏబివిపి వరంగల్ విభాగ్ హస్టల్స్ కో-కన్వీనర్ ప్రేమ్ కుమార్**

*కాటారం, జనవరి 3, ప్రభాతవార్త*



గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో నెలకొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబివిపి వరంగల్ విభాగ్ హస్టల్స్ కో-కన్వీనర్ గుజ్జుల ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినీలు హస్టల్‌లో నెలకొన్న పలు సమస్యలను దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ విద్యార్థినీల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపిస్తూ, మనోవేదనకు గురి చేస్తూ ఉందని అన్నారు. కావున వెంటనే ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేసి విద్యార్థినీల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల సందర్శనకు వచ్చిన ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాటారం నగర కార్యదర్శి వంశీ, జిల్లా హస్టల్స్ కన్వీనర్ సాయి, అనిల్, నరేష్ తదితరులు ఉన్నారు.

## బోధనోపకరణాల ప్రదర్శన

*మహదేవపూర్(కాటారం), జనవరి 3, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాటశాలలో జరిగిన బోధనోపకరణాల ప్రదర్శనను ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, సర్పంచ్ శ్రీపతి బాపు, తొలిమెట్టు మండల నోడల్ అధికారి డి.శంకరయ్య మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఉపాధ్యాయులు ఎంతో శ్రమతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా తయారు చేసిన ఉపకరణాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతూ..విద్యార్థులు అద్భుతాలు చేయాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాల్సి ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, మహేందర్ రెడ్డి, మణిమాల, కాంప్లెక్స్ సెక్రటరీ ఆర్.తిరుపతి, సిఆర్‌పిలు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ఇంచార్జ్‌గా పుట్టల వెంకటేష్

*మహముత్తారం, జనవరి 3, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా పుట్టల వెంకటేష్ నియమితులయ్యారు. మంగళవారం మహాముత్తారం మండలకేంద్రంలో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వెంకటేష్‌ను మండల పార్టీ అధ్యక్షుడు వక్కల పడువలి కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రూ.5లక్షలతో పక్కా గృహాలు నిర్మిస్తాం

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**
**- పేదలను మోసం చేసిన సిఎం కేసిఆర్**
**- దోచుకున్న పంచాయతీ నిధులను తిరిగి జమ చేయాలని డిమాండ్**



**చిట్యాల, జనవరి 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోను, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, అధికార పగ్గాలు చేపట్టగానే ఇండ్లు లేని నిరుపేదలకు రూ.5లక్షల వ్యయంతో నిర్మించి సొంత ఇంటి కలను సాకారం చేయడం జరుతుందని టిపిసిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అర్హులందరికీ డబుల్‌బెడ్ రూంలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నిరసన ధీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. రూ.5లక్షలతో డబుల్‌బెడ్ రూం నిర్మిస్తామని హామీలు ఇచ్చి నిరుపేదలను మోసం చేశారని మండిపడ్డారు. మంజూరైన గృహాలను కట్టించలేని ప్రభుత్వం ఇప్పుడు సొంత ఇంటి స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు చెల్లిస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. గ్రామాలభివృద్ధికి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను దారి మళ్లించి వాడుకోవడం ఏంటని మండిపడ్డారు. గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం కోసం తమ నేత రేవంత్‌రెడ్డి చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని సైతం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఎన్నో ప్రాణత్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలనకు అంకితమైందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం తమ నేత సోనియాగాంధీ పెట్టిన భిక్ష అని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రధానమంత్రిగా రాహూల్ గాంధీ చేపడుతారని, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం ఖాయమని చెప్పుకొచ్చారు. జనం ఓట్లతో గెలిచిన నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించాలని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల సమస్యలను పక్కనబెట్టి, వీపరీతమైన ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖునీ అయ్యిందని, సంక్షేమ పథకాలు పార్టీల నాయకులకు కార్యకర్తలకు తప్ప పేద ప్రజలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దెబ్బ రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, జిల్లా నాయకుడు ముకిరాల మధు వంశీ కృష్ణ, దూడపాక శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎంపిటీసీ దెబ్బుట అనిల్, వర్కింగ్ ప్రసిడెంట్ మూలశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, సీనీయర్ నాయకుల దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కంరయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు రాజమౌళి, శనిగరపు మొగిలి, దాసరపు సాంభయ్య, సృజన్, కుమార్, పార్టీ నుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్, ఉపసర్పంచ్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఎట్టకేలకు టీబీజీకేఎస్ కమిటీ ఏర్పాటు

**- నిరసన తెలుపుతున్న సీనియర్‌లు**

**భూపాలపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో విభేదాలు బయటపడ్డాయి. భూపాలపల్లి ఏరియాలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా కొనసాగిన కొక్కుల తిరుపతి మరణంతో ఖాళీగా ఉన్న పదవికి పలువురు పోటీ పడగా ఎట్టకేలకు యూనియన్ అధ్యక్షుడు బి వెంకట్రావ్ అట్టి పదవిని భర్తీ చేయకుండా 8 మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డి, తుమ్మోటి రఘోత్తంరెడ్డి, ఏబూసి ఆగయ్య, నాగవెల్లి సదానందం, మండ సంపత్, బత్తుల వెంకటేశ్వర్లు, చల్ల జక్కిరెడ్డి, మిరుపాల నర్సింగరావులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఈ విషయంలో సీనియర్‌గా పనిచేసిన కొంత మంది నిరసన తెలుపుతున్నారు. సీనియర్‌లను కాదని పదవి విరమణ చేసిన వారికి, ఇటివల యూనియన్‌కు వచ్చిన వారికి ప్రాధాన్యం కల్పించటం పట్ల నిరసన తెలుపుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సీనియర్‌లుగా ఉన్న మెత్కుపల్లి సమ్మిరెడ్డి, వారనాసి గౌరిపతిశర్మ, రాజిరెడ్డిలకు అవకాశం కల్పించాలని యూనియన్ అధ్యక్షులు వెంకట్రావ్‌కు సిఫారసు చేసినట్లు సమాచారం. త్వరలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించే అవకాశం ఉందని యూనియన్ వర్గాలు చెబుతున్నాయి.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**- చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్**



**చిట్యాల, జనవరి 3, ప్రభాతవార్త:** ఆదర్శమూర్తి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేవు ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్యలు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ అధ్యక్షతన పావిత్రి బాయి పేలూ 182వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య, సర్పంచ్ ఆకుల రవీందర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి వంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేంధర్, నాయకులు గురుకుంట్ల కిరణ్, అరేపల్లి నర్సింహా రాములు, సరిగోమ్ముల రాజేందర్, మాసు రమేష్, కట్కూరి రాజేందర్, గుర్రం రాజమౌళి, లద్దునూరి ప్రభు, పుల్ల సంజయ్, పుల్ల బన్నీ, ఉయ్యాల రమేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి హుండీ లెక్కింపుకు శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు



**గణపురం, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. యాదాద్రి దేవస్థానం పిలుపు మేరకు శ్రీలక్ష్మీ ఆదేశానుసారం ఆకుల సుభాష్ అధ్యక్షతన కమిటీ సభ్యులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన యాదాద్రి ఆలయంలో హుండీ లెక్రింపులో పాల్గొనడం, లెక్కింపులో మనదేశ డబ్బుతో పాటు విదేశాల డబ్బు అమెరికా, సౌదీ, సింగాపూర్, మలేషియాతో పాటు పాకిస్తాన్ కరెన్సీ ఉండడం చాలా సంతోషకరమని కమిటీ సభ్యులు తెలిపారు. లెక్కింపు సేవలో ఆకుల దామోదర్, వాల నర్సింగరావు, గుండా సదానందం, కేశెట్టి ఆదిరెడ్డి, సిగం రాజవీరు పాల్గొన్నారు.

# సమాజానికి అనుసంధానం చేసే కార్యక్రమాలతో గుర్తింపు

**- కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**
**-కాటారం ప్రభుత్వ పాఠశాలలో టిఎల్ఎం ఎగ్జిబిషన్**

**కాటారం, జనవరి 3, ప్రభాతవార్త:** పాఠశాలను సమాజానికి అనుసంధానం చేసే కార్యక్రమాలతో మంచి గుర్తింపు లభిస్తుందని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి, జిల్లా సిఎంఓ కిషన్‌రావు పాల్గొన్నారు. అదేవిధంగా అందరూ ఉపాధ్యాయులు ప్రదర్శించిన వాటిని వారు చూసి ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చాలా బాగా జరుగుతుందని, అదేవిధంగా పాఠశాలను సమాజానికి అనుసంధానం చేసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ఇంకా బాగుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం చేయకుండా ఉపాధ్యాయుల సొంత ఖర్చులతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. కరోనా వల్ల విద్యకు దూరమైన పిల్లలకు టిఎల్ఎం సహాయంతో బోధించడం బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మోడల్ ఆఫీసర్ మీసా రాజమల్లయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కిషన్ నాయక్, రజిత, ఆర్పీలు సత్యం, సురేష్, రఘునందన్, మోహన్, రాజు, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**నర్సంపేట, జనవరి 03, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామ పరిధిలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరము ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్ బరిగేల లావణ్య,బాషబోయిన శీను ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి వార్డ్ మెంబర్స్ అండ్ గ్రామ సిబ్బంది బి.సధాకర్ యు.సురేందర్ గ్రామ ప్రజలు సమారుగా 250 మాత్రలను పంపిణీ చేశారు.మెడికల్ ఆఫీసర్ ఎం.అనిత, ఫార్మసిస్ట్ డి.ప్రియాంక సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ కమిటీ సభ్యులు టి.యుగేందర్, నర్సంపేట వినియోగదారి మండలి బాధ్యులు పెండ్యాల సురేందర్, బి.కెదారి నూనె వంటకు ఉపయోగించే నూనెలలో నువ్వులనూనె చాలా మంచిది అల్ప ఆహారము జీర్ణం చేయును ఆకలి పుట్టించును కీళ్ళ నొప్పులు తగ్గిపోతాయి. ఒతపండు ఆకలి పెంచును. హృదయానికి మంచిది రుచి కారము రక్త శుద్ధినీ చేయును.



# అంగన్వాడి కేంద్రంలో మెనూ పాటించాలి

**- అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన తహశీల్దార్ వై రామారావు**

**టేకుమట్ల, జనవరి 03, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలోని ఒకటవ అంగన్‌వ్వాడి కేంద్రంలో తహశీల్దార్ వై రామారావు ఆకస్మిక తనఖీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన స్టాక్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, చిన్నారులకు గర్భిణీ మహిళలకు అందించే పౌష్టికాహార సక్రమంగా అందించాలని, పౌష్టికాహార మెనూ తప్పకుండా పాటించాలని, అంగన్వాడి కార్యకర్తక అరకొండ చంద్రకళకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరకొండ చంద్రకళ, హెల్పర్ పురుషోత్తం లచ చ్చమ్మ, కవిత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

***మహబూబాబాద్ రూరల్, జనవరి 03, ప్రభాతవార్త:***

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి అణగారిన వర్గాల కోసం జీవితాంతం శ్రమించిన సావిత్రిభాయి పూలే 192వ జయంతి కార్యక్రమం ఎంపీపిఎస్ జి. లక్ష్మి అధ్యక్షతన మంగళవారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలికల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటుచేసి సావిత్రి భాయి విద్యాబోధన చేసి వారి బాగుకోసం జీవితాంతం కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, లక్ష్మి, రాధిక, డి. కవిత, తదితరులు పాల్గొన్నారు.

**........ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**


చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఓబిసి అర్బన్ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనే మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పర్తి శ్రీధర్, ఎండి అరుణ్, వెన్నమల్ల వెంకటస్వామి, తేజావత్ శంకర్ నాయక్, గుగులోతు నరేష్, చెన్నా సీతారాములు, కొత్త యుగంధర్, భూక్యా లాలు, గాడిపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

**......... సిపిఐ ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సామలక్ష్మి, నాగెల్లి యాకమ్మ, పద్మ, సమ్మక్క, మాలి, తదితరులు పాల్గొన్నారు.

**.......... ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 18న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**- రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు**

***మహబూబాబాద్, జనవరి 03, ప్రభాతవార్త:***

కంటివెలుగు 2023 కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హైద్రాబాద్ నుండి మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్సు ద్వారా కంటి వెలుగు కార్యక్రమంపై పటిష్టమైన ప్రణాళిక చేపట్టాలని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 18న ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమం కొరకు ఈ నెల 12వ తేదీలోపు ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో మైకుల ద్వారా ప్రజలకు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి 927 వైద్యులను, జిల్లాకు ఇప్పటికే 7 లక్షల కళ్లజోళ్లు వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 టీమ్స్ 100 రోజుల పాటు 16513 కేంద్రాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. గతంలో మొట్టమొదటి సారిగా కంటి వెలుగు చేపట్టి 154 కోట్ల మందికి కంటి పరీక్షలు చేశామన్నారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో 461 గ్రామ పంచాయితీలకు 38 టీంలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో కంటి వెలుగు బోర్డులు ఏర్పాటుచేసి కంటి వెలుగు పరీక్షల తేదీలు ప్రదర్శింప చేయాలన్నారు. ఈ కాన్ఫరెన్సులో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, సబిత ఇంద్రారెడ్డి, ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జెడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, హరిప్రియ, జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమన్వయంతో విధులు నిర్వహించాలి

**- ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారి గుగులోతు రవి**

***మరిపెడ, జనవరి 03, ప్రభాతవార్త:***

వైద్యులు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు సమన్వయంతో పనిచేస్తూ రోగులకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారి గుగులోతు రవి జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ చేతుల మీదుగా అనుమతి పత్రం పొందిన నేపథ్యంలో వైద్యసిబ్బంది డా॥రవిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా॥ రవి మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి సమయపాలన వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కృషి చేయాలి. ప్రభుత్వ దావఖానాలపై రోగులకు నమ్మకం కల్గించేవిధంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సతీష్, హారిక, కోటేశ్వరి, సూపర్వైజర్ కృష్ణ, సుదర్శన్, శోభ, లక్ష్మి, సుధాకర్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే

**- మండల పంచాయితీ అధికారి పూర్ణచందర్ రెడ్డి**

***మరిపెడ, జనవరి 03, ప్రభాతవార్త:***

సమాజంలో ఉన్న ఋగ్మతలను రూపుమాపటానికి నిరంతరం కృషి చేస్తూ సామాజిక సంఘ సంస్కర్తగా సావిత్రిభాయి పూలే ఎన్నో విజయాలు సాధించిందని మండల పంచాయితీ అధికారి యనమల పూర్ణచందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సావిత్రిభాయి పూలే 192 జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆడబిడ్డలకు విద్యనందించడానికి నిరంతరం పాటుపడిన వీరవనిత సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శేషశయనం, వివిధ గ్రామాల పంచాయితీ సెక్రటరీలు శ్రీరామకృష్ణ, లెనిన్, సుధాకర్, నరేష్, బాలాజి, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మహిళల అభ్యున్నతికి పాటుపడిన త్యాగజీవి సావిత్రిబాయిపూలే

***గార్ల, జనవరి3 ప్రభాతవార్త:***

కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి, ఆధునిక విద్యతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని తలంచి వారికోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోత్మురాలు సావిత్రిబాయిపూలే అని తెలంగాణ గిరిజన సంఘం అద్యక్ష, కార్యదర్శులు మాళోత్ శాంతికుమార్, భూక్య హరినాయక్ అన్నారు. జాతీయ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురష్కరించుకొని మంగళవారం మండల కమిటి ఆద్వర్యంలో మండలంలో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కమిటి ఆద్వర్యంలో స్థానిక సావిత్రిబాయి పూలె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు మనువాదం ముసుగులో హిందు మతోన్మాదం ఈదేశ మూలవాసులైన బహుజనులపై బలవంతంగా రుద్దబడుతుందని మనువాదానికి మరణశాసనం సావిత్రిబాయిపూలే అని అన్నారు. ఆనాడు అట్టడుగు వర్గాల మహిళలకు చదువు, సంపదవంటి సమస్త హక్కులను నిరాకరించిన దేశంలో సాంప్రదాయాలను దిక్కరించి మొట్టమొదటి ఉపాద్యాయురాలిగా పాఠశాలను ప్రారంభించిన వీరవనితని కొనియాడారు. మహిళా సాధికారితకు మరంత ఊతం ఇవ్వాలని, బాలికవిద్య నూరుశాతం సంపూర్ణం చేసిననాడే చదువుల మహోతల్లి సావిత్రిబాయిపూలేకు మనమిచ్చే ఘనమైన నివాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీనివాస్‌నాయక్, పూల్‌సింగ్‌నాయక్, రవినాయక్, రమేష్, రవి, వీరన్న, తదితరులున్నారు.



## ఎంచుకున్న లక్ష్యంను సాధించుకునే దిశగా కృషిచేయాలి

***గార్ల, జనవరి3 ప్రభాతవార్త:***

బాల్యం నుండియే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుకునే దిశగా కృషి,పట్టుదలతో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని జాతీయ అవార్డు గ్రహిత సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. స్థానిక కస్తూరిబాగాంధి పాఠశాలలో ప్రత్యేక అధికారిణి ఉషారాణి అద్యక్షతన ఏర్పాటు చేసిన పరీక్షలలో విజయం సాధించే సామార్ధ్య ప్రేరణ సదస్సులో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. తల్లిఒడిలాంటి పాఠశాలలో కష్టమైన ఇష్టంగా చేసుకొని కష్టపడి చదివి విజ్ఞానమనే గట్టిపునాధులు వేసుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకొని లక్ష్యంగా ఉన్నత చదువులను పూర్తిచేసి సమాజం గర్వపడేలా ఎదగాలని సూచించారు. చదువు అనేనిచ్చేనతో అనుకున్న ఎత్తుకు చేరుకోవాలని, అందుకు సెల్‌ఫోన్, టివి, సినిమాలు చదువుకు అవరోదాలు కాకుండా జాగ్రత్తలు పడాలన్నారు. కౌమారదశలో మనసును ఏకాగ్రతతో సమన్వయం చేసుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య మిత్ర, స్వచ్ఛందసంస్థ ప్రతినిధి వెంగంటి శుభ, ఏఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది మంగిలాల్, శ్వేత, పాఠశాల ఉపాద్యాయులు పార్వతి, స్వప్న, బాయమ్మ, అపర్ణ, హైమావతి, విజయ, ముత్తమ్మ, నాగమణి, గంగమ్మ, సుశీల, రమాదేవి, రజిత, స్వరూప, విద్యార్థులు, తదితరులున్నారు.



## తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు పూలే

నెల్లికుదురు, జనవరి 3, (ప్రభాతవార్త)

ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. గురువారం కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడిన దేశంలో, అనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలకు దిక్కరించి భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా 1848లో మే 12 దేశంలో బహుజనులకోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమతిప్పని ధైర్యశాలిగా అభివర్ణించారు. ఆమె 18ఎండ్ల వయస్సులోనే దళితులు, స్త్రీల విద్యావ్యాప్తికి ఎంతో కృషిచేశారన్నారు. విద్యతోపాటు ఆనాటి సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను వ్యతిరేకిస్తూ వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని,ఆమె ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక, అద్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

నెల్లికుదురు, జనవరి 3, (ప్రభాతవార్త)

మండలంలోని మధనతుర్తి గ్రామ శ్రీ శ్రీ కోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించుకున్నట్లు సర్పంచ్ కొమ్ము అనీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరయాణంలోకి సంచారం చేసే ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటామన్నారు. హిందూ పురణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై ముల్లోకాల నుంచి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగుపెట్టి భక్తులందరికి దర్శనం ఇస్తారని, ఈ రోజున స్వర్గానికి ద్వారాలు తెరుచుకుంటాయని భక్తుల విశ్వాసంగా నమ్ముతామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినంలో బాగంగా శ్రీ అండాల్ అమ్మగారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసిఆర్ : ఎంపిపి

నెల్లికుదురు, జనవరి 3, (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసిఆర్ కాగ, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మానుకోట నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాతగా నిలుస్తున్నారని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. మంగళవారం 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులను, కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌కు పుష్పగుచ్ఛాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.



## సమస్యల పరిష్కారమే టిపిటిఎఫ్ లక్ష్యం

నర్సింహులపేట, జనవరి 3, (ప్రభాతవార్త)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టిపిటిఎఫ్ లక్ష్యమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2023 సంవత్సర క్యాలెండర్‌తోపాటు డైరిని కాంప్లెక్సు ఎచ్ఎం శ్రీలత చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ....దైనందిన జీవితంలో క్యాలెండర్‌తోపాటు డైరీలో రోజువారి కార్యక్రమాలను నమోదు చేసుకుని ఓ ప్రణాళిక యుతంగా వెళ్ళడానికి మార్గం నిర్దేశాలుగా ఉపయోగపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి వై క్రాంతి కుమార్, రమేష్, వెంకట్రాం నర్సయ్య, బిక్షపతి, జైపాల్, కృష్ణ, రాజు, శేఖర్, నర కుమార్, పాల్గొన్నారు.




## వరి నాట్లను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి

### నాటు సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

మంగపేట జనవరి03, (ప్రభాతవార్త)

రైతులు పంట వేసుకునే సమయంలో జాగ్రత్తలు పాటించాలని నారు మడి చేసుకునే సమయం నుండే జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించ వచ్చని, తెగుళ్ళు, పురుగులను, దోమను నివారించ వచ్చని రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధిస్తే రైతుకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ అన్నారు. మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.గౌస్ హైదర్, మంగపేట వ్యవసాయాధికారి ఎస్.చేరాలుతో కలిసి వేసంగి వరినాట్లను పరిశీలించారు పంటలో పరిశీలనలో బాగంగా వరి నాట్లను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు ప్రతీ ఒక్కరూ విధిగా కార్బెండిజమ్ 1కేజీ, విత్తనాలను నాటే ముందుగా విత్తనాలకు విత్తన శుద్ది చేయాలని అదే విధంగా నారు మడుల్లో 1కేజీ యూరియా, 500గ్రాముల పొటాష్ వాడాలని తెలిపారు. అదే విధంగా నాటు వేయడానికి వారం రోజులు ముందుగా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జీ గుళికలను 1కేజీ నారుమడుల్లో వెదజల్లాలని తెలిపారు. నాటు వేసే సమయంలో ఎకరాకు 40కేజీల యూరియా, 15కేజీల సింగిల్ సూపర్ పాస్ఫెట్, 35కేజీల పొటాష్ వాడాలని సూచించారు. వరి పంట పిలక దశలో 45కేజీల యూరియా, చిరు పొట్ట దశలో 40కేజీల యూరియా మూడు దశల్లో వాడాలని ఆయన రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చేరాలు, టెక్నికల్ ఎ.ఓ. వాజీద్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆక మహేష్, సీనియర్ రైతు వత్సవాయి శ్రీధర్‌వర్మ, రైతుబంధు కో-ఆర్డినేటర్ మదార్ సాహెబ్, జూనియర్ అస్టెంట్ శ్రీనివాస్ తదితర రైతులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం

### పార్టీ అభివృద్ధికి గ్రామ అధ్యక్షులు సమన్వయంతో నడవాలి

### రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి

మంగపేట జనవరి03, (ప్రభాతవార్త)

మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని ఎస్టీసెల్ జిల్లా నాయకులు గుమ్మడి సోమయ్య పిలుపు నిచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం ముందుకుత ఈసుకెళ్ళాలని సోమయ్య సూచించారు. గ్రామ కమిటీల అధ్యక్షులు గ్రామాలల్లో ప్రజలకు తెలిజేయాలని, అదే విధంగా మండలాన్ని క్లస్టర్‌లుగా విభజించి ప్రతీ క్లస్టర్లకు ఇన్చార్జ్‌లను నియమించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ అధ్యక్షులు వారి శాయశక్తులా కృషి చేయాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కృషి చేయాలని అధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని సోమయ్య కోరారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర ఉంటుందని ఈపాదయాత్ర ముఖ్య ఉద్దేశం ప్రజా సమస్యలు తెలుసుకోవడం వాటిని సాధించడం కోసం ప్రజల పక్షాన పోరాటం చేయడం, కేంద్ర, రాష్ట్రాల ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలను ఎండగట్టం వాటిని గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని సోమయ్య తెలిపారు. పార్టీలో సీనియర్‌లు, జూనియర్లు అనే తేడా లేకుండా కలుపుకు పోవాలని ప్రతీ ఒక్కరికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అయ్యోరి యానయ్య, కాటబోయిన నర్సింహారావు, మైప లాలయ్య, హిదయతుల్లా, చాదమల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మంగపేట మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, జంగం భానుచందర్, కురుసం రమేష్, చెట్టుపల్లి ముకుంధం, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, పోడెం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీయూ క్యాలెండర్ అవిష్కరణ

వెంకటాపురం(నూగూరు),జనవరి03,(ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద మంగళవారంనాడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు చేతుల మిదుగా ఎస్టీయూ(స్టేట్ టీచర్స్ యూనియన్) సంఘంకి సంబంధించిన క్యాలెండర్,డైరీలను అవిష్కరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు పంద రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగంలో సమస్యల పరిష్కరంలో 75వసంతాలు పూర్తిచేసుకుంది అని ఇదే స్పూర్తితో రానున్న రోజుల్లో విద్యారంగంలోని సమస్యలకు కృషిచేస్తాం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు లాలయ్య, రాంబాబు, రమణయ్య, శేషాచలం, గోవర్ధన్, సమ్మక్క, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



## కెజిబివిని సందర్శించిన ఎంపి

**గూడూరు, జనవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాన్ని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం ఉపాధ్యాయ యునిలు, విద్యార్థినులతో మాట్లాడారు. వారి నుండి పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. బోధనా సిబ్బంది విజ్ఞప్తి మేరకు ప్రాంగణంలో సోలార్ లైట్ల ఏర్పాటు కొరకు తన ఎంపి నిధుల నుండి రూ.1 లక్ష మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బాలికలు కష్టపడి చదువుకొని ఉన్న స్థానాలను అధిరోహించాలన్నారు. భోధనా సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**కాటమయ్య వేడుకలో....**

బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం అక్కడి గౌడ గీత కార్మిక కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహించిన కంఠమహేశ్వరస్వామి వేడుకలో ఎంపి కవిత పాల్గొన్నారు. గత సంవత్సరం కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేంగా గుడి నిర్మించి విగ్రహాలను పునఃప్రతిష్టించారు. ఆనవాయితిలో భాగంగా మూడేళ్ల పాటు వరసగా వేడుక నిర్వహించాల్సి ఉండగా రెండు రోజులుగా కాటమయ్య ఉత్సవాలు నిర్వహిస్తుండడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో మంగళవారం నాటి వేడుకలో పాల్గొన్న ఎంపి కవిత గౌడ కుటుంబాల వారితో కలిసి జలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో కలిసి బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## ఈ నెల 29న ఆదివాసి సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**కొత్తగూడ జనవరి 3 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ ఆదివాసీల హక్కులను చట్టాలను అమలు చేసి ఆదివాసీల ప్రాంతంలో పరాయి కారులకు భూముల వనరులను కాపాడుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని గిరిజనేతరులను



మైదాన ప్రాంతానికి తరలించాలని, గిరిజనేత రులకు అక్రమంగా కల్పించిన ఓటు,హక్కు రేషన్ కార్డ్ ఆధార్ కార్డులను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడ ఆదివాసి మండల కేంద్రంలో ఆదివాసి సింహ గర్జన బహిరంగ సభ నిర్వహించ తలపెట్టడం జరిగింది.అని ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ ప్రజా సంఘాల,ప్రజాప్రతినిధుల,దొర పటేల్ల సంఘం ఆదివాసీ ఉద్యోగుల సమావేశం మండల కన్వీనర్ వాసం కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించగా తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి,రాష్ట్ర కార్యదర్శులు పడిగె నగేష్,బూర్క యాదగిరి,కొత్తగూడ,గంగారం,బయ్యారం మండలాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,సర్పంచ్‌లు,దొర పటేల్‌లు మహిళా సంఘం,ఆదివాసీ ఉద్యోగులు పాల్గొని జనవరి 29న ఆదివాసి సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీలకు వెయింగ్ మిషన్ల పంపిణి దాతల సహకారంతో ఖరీదు

**గూడూరు, జనవరి 3, ప్రభాతవార్త**

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలంలోని మట్టెవాడ సెక్టార్‌లో ఉన్న 19 అంగన్‌వాడీ కేంద్రాలకు డిజిటల్ వేయింగ్ మిషన్స్‌ను పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీటిని ఆయా అంగన్‌వాడీ టీచర్లకు అందజేసారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నిలోఫర్అజ్మీ మాట్లాడుతూ తమ విజ్ఞప్తి మేరకు మండలంలోని జగన్నాయకులగూడెం, ఎర్రకుంటతండా, దుబ్బగూడెం సర్పంచ్‌లతో పాటు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులు అందించిన ఆర్థిక సహకారంతో వెయింగ్ మిషన్లను ఖరీదు చేసి అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయంచడం జరుగుతున్నదన్నారు. ముగ్గురు సర్పంచ్‌లు కలిసి 8, ఎటిఎ ఉపాధ్యాయులు 11 వెయింగ్ మిషన్లకు ఆర్థికసాయమందించడం జరిగిందని తెలిపిన సిడిపిఓ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీరిచ్చిన స్ఫూర్తితో మిగతా అంగన్‌వాడీ కే ంద్రాలలో కూడా వెయింగ్ మిషన్ల ఏర్పాటుకు దాతలు సహకరించాలని, వీరందించిన సహకారం గురించి జిల్లా అధికారులు ధృష్టికి తీసుకువెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఏఓతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలు అభినందనీయం

**కేసముద్రం, జనవరి 3, ప్రభాతవార్త**

పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు అన్నారు. మండలంలోని పెనుగొండ శివారు కట్టుగూడెంలో లయన్ స్క్లబ్ మాజీ అధ్యక్షుడు బోగోజు నాగేశ్వరాచారి తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. పుట్టినరోజు పురస్కరించుకొని గ్రామంలోని 30 ఆదివాసీ కుటుంబాలకు, పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు అందజేయగా వాటిని ఎస్ఐ చేతుల మీదుగా పంపిణి చేసారు. లయన్స్‌క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు పోలీసుల నుండి ఎల్లవేళలా సహాయసహకారాలు ఉంటాయన్నారు. నాగేశ్వరచారి మాటా ్లడుతూ ఆదివాసీ కుటుంబాల సమక్షంలో తన పుట్టినరోజు వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. అనంతరం బర్త్‌డే కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మారగాని కృష్ణ, లక్కాకుల సత్యనారాయణ, సర్పంచ్ మాచర్ల నిర్మలరమేష్, యర్నం శ్రీరాములు, డాక్టర్ చంద్రశేఖర్, చిర్ర యాకాంతంగౌడ్, బొప్పిడి రాంమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎస్‌కె బాలు, శంకర్‌గౌడ్, ఈసాల కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్, కరుణాకర్, శ్రీహరి పాల్గొన్నారు.




## ఇనుగుర్తిలో గ్రంథాలయ సభ్యత్వ నమోదు

**కేసముద్రం (ఇనుగుర్తి), జనవరి 3, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రంథాలయ ఇంచార్జి లింగాల శ్రీకాంత్, ఉన్నతపాఠశాల హెచ్ఎం బి.రాజేందర్‌ల సమక్షంలో పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రంఘాలయ సభ్యత నమోదు కార్డులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకోవడం వల్ల భవిశ్యత్తులో అది విద్యాపరంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విశయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి అసరమైన అన్ని పుస్తకాలను గ్రంథాలయం ద్వారా సేకరించుకొని చదువుకోవచ్చన్నారు. ఇంట్లో ఇచ్చే డబ్బులను పొదుపు చేసుకొని మంచి మంచి పుస్తకాలను కొనుక్కోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేదర్, బి.గోపి, యాకయ్య, అజాద్‌చంద్రశేఖర్, శ్రీనివాసరావు, కుమారస్వామి, లక్ష్మినర్సమ్మ, గౌతమి, హరిబాబు పాల్గొన్నారు.



## బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాపూలే జయంతి

**గూడూరు, జనవరి 3, ప్రభాతవార్త**

బామ్‌సెఫ్ (బిఎఎంసిఇఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గిరిజన బాలికల గురుకులంలో సావిత్రబాయి పూలే 192వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బామ్‌సెఫ్ జాతీయ నాయకుడు బానోతు భీమ్లానాయక్ మాట్లాడుతూ దేశంలో అంటరానితనం, నిరక్షరాస్యత రాజ్యమేలుతున్న రోజుల్లో తొలి ఉపాధ్యాయురాలిగా తన సేవలందించిన సావిత్రిబాయిపూలే చిరస్మరణీయురాలన్నారు. జయంతి వేడుకల సందర్భంగా మండలంలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సావి త్రిబాయిపూలే చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బామ్‌సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వీరన్న, భూక్య సురేష్‌నాయక్, రహీంపాషా, జిసిడిఓ విజయకుమారి, హెచ్‌ఎంలు చీర భిక్షపతి, రేగ కాంతారావు, వసంత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కల్వలలో సావిత్రిబాయిపూలే జయంతి

**కేసముద్రం, జనవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి చేసిన సంఘసేవ, ప్రజాసేవ, విద్యాసేవల గురించి తెలియజేసారు. మహిళా ఉపాధ్యాయులు రోజారాణి, జ్యోతి, స్వరూపరాణి, సుమలత, రాధాదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామనర్సయ్య, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టిఎన్‌జీవో క్యాలండర్ విడుదల చేసిన కలెక్టర్



**భూపాలపల్లి, జనవరి 03, ప్రభాతవార్త**
టిఎన్‌జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఉద్యోగులు పేదలకు సేవ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్ అధ్యక్షత వహించగా నాయకులు హరిక్రిష్ణ, కోశాధికారి దశరథరామారావు, అలివేలు, సత్యనారాయణ, అన్వర్, వంశీకృష్ణ, వినోద్, సరోజ, వినోద్, సాయి, స్వప్న, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావును కలిసిన తెలంగాణవిజయ్



**నల్లబెల్లి, జనవరి 3, ప్రభాతవార్త**
మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రచయిత ఉద్యమకారుడు తెలంగాణ విజయ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు తాను చేసిన పలు రచనలను మంత్రికి వివరించారు. గతంలో సైతం మంత్రి హరీష్‌రావుకు విజయ్ అత్యంత సన్నిహితుడు అని పలువురు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి హరీష్‌రావు విజయ్‌ని ఆలింగనం చేసుకోవడంతో పాటు మరిన్ని రచనలు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని విజయ్‌కి సూచించినట్లు తెలిసింది.

## అన్యాక్రాంతానికి గురైన భూమిని పరిశీలించిన రెవిన్యూ అధికారులు

**- వార్త కథనానికి స్పందన**




**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:**
సర్వే నెంబర్ 85 వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో హాట్ టాపిక్‌గా మారిన సంఘటన, కంచే చేను మేసింది అని, రికార్డులు మార్చిన విశ్రాంత వీఆర్వో అని గతంలో వార్త పత్రికలో పలు కథనాలు వెలువడిన నేపథ్యంలో మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశాల మేరకు సర్వేయర్లు, డీఐ శ్రీనివాస్, డిప్యూటీ సర్వేయర్ ఆర్ఐ నరేందర్‌లు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఎంతటి వారిపై అయినా ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

# మడేలయ గుడి స్థలాన్ని పరిరక్షించండి



**ఎమ్మెల్యేకు రజక కులస్తుల అభ్యర్థన**

**నర్సంపేట, జనవరి 3, ప్రభాతవార్త**
పట్టణంలోని ఆరో వార్డు ద్వారకపేటలో గల సర్వే నెంబర్ 234/1లో 28 గుంటల భూమి రజక కులస్తులకు కేటాయించిందని ఇట్టి భూమిని పరిరక్షించాలని ద్వారకపేట గ్రామ రజక సంఘం కులస్తులు ఎమ్మెల్యే పెద్దిని కోరారు. గ్రామంలో మడేలయ దేవుడి గుడితో పాటు దోబీగాట్స్‌కు 28గుంటల స్థలాన్ని కేటాయించారని ఇట్టి స్థలాన్ని కొంత మంది స్మశానవాటికకు మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇదే వార్డులో 2.5 ఎకరాల స్థలంలో స్మశానవాటికకు నిధులు కేటాయించారని అట్టి నిధులను నిర్మిణానికి ఖర్చు పెట్టకుండా కొంత మంది తమకు కేటాయించిన భూమిపై కన్నేసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని అన్నారు. గ్రామంలో 50 రజక కుటుంబాలు ఉన్నాయని ఇప్పటికైనా మా కులానికి సంబంధించిన స్థలాన్ని రక్షించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కులానికి చెందిన పి.రవి, సందీప్, వెంకటేష్, వీరన్న, సుమన్, సదానందం, వినయ్, రాజు తదితరులు ఉన్నారు.

## అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు..

**-మండల వ్యవసాయాధికారిణీ ప్రభావతి**



**పలిమెల, జనవరి 3, ప్రభాతవార్త**
ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు అమ్మరాదని మండల వ్యవసాయాధికారిణీ యం.ప్రభావతి అన్నారు. మంగళవారం పలిమెల మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించారు. తనిఖీల్లో భాగంగా ఎరువుల దుకాణాల్లోని రికార్డులు, బిల్ బుక్‌లను, నిల్వ ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని, రైతులు ఎరువు బస్తాలు కొన్నప్పుడు వారికి తప్పకుండా రశీదు ఇవ్వాలని, ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే



**-పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు -మహనీయుల త్యాగాలు ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి -జెడ్పీ చైర్మన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ -బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పుట్ట మధుతోనే సాధ్యం -పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత**

**కాటారం, జనవరి 3, ప్రభాతవార్త**
సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, జెడ్పీ ఛైర్మన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ రాకేష్, బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరే కృష్ణలు అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి మాసోత్స వాల ముగింపు సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహిళలు చైతన్యవంతులు కావాలనే ఉద్దేశ్యంతోనే ఈప్రాంతంలో మహిళా చైతన్య సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నలభై సంవత్సరాలుగా ఈప్రాంతంలో ఒకే కుటుంబానికి ఓటు వేయడం జరిగిందన్నారు. కానీ వారు మాత్రం మనలిన బానిసలుగా చూస్తునే ఉన్నారనే విషయాన్ని గుర్తుచేశారు. ఒకేఒక్కసారి మాకు అవకాశం కల్పిస్తే ఈప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ముందుంచామని గుర్తు చేశారు. కావున రానున్న ఎన్నికల్లో గెలిపించుకొని మరింత అభివృద్ధిని మానుండి కోరుకోవాలని కోరారు. అవకాశం ఇవ్వండి..అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని పుట్ట మధు అన్నారు. కాటారం, మహాముత్తారం, పలిమెల, మహాముత్తారం మండలాలు కలిసేటువంటి బ్రిడ్జిలు, రోడ్లను వేయడం జరిగిందన్నారు. అణగారిని కులాలపై ఇప్పటికి బ్రాహ్మణాధిపత్యం ఈప్రాంతంలో కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహనీయుల చరిత్రను ప్రజలకు తెలిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల ఓట్లతో గెలిచిన దుద్దిళ్ల తండ్రి,కొడుకులు వారి గురించి ఏనాడు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కానీ మేము మాత్రం మహనీయుల త్యాగాలను అందరికీ తెలియజేప్పే కార్యక్రమంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదును అందజేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పుట్ట మధుతోనే సాధ్యమని ప్రజలు అక్కున చేర్చుకొని ఆదరించాలని పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. ఈకార్యక్రమంలో మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు జక్కు రాకేష్, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మహిళా ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.